## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వార్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగుతుంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు / మండల / నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number :
9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 90 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 14 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00


### ఫరీదాబాద్ మాడ్యూల్‌లో
# మరో డాక్టర్

**కష్టంగా మారిన మృతుల గుర్తింపు ప్రక్రియ**



(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 13 : ఫరీదాబాద్ మాడ్యూల్‌కు సంబంధించి మరో డాక్టర్‌ను భద్రతాధికారులు అరెస్టు చేశారు. జమ్మూకశ్మీర్‌కు చెందిన కార్డియాలజిస్ట్ విద్యార్థి డాక్టర్ మహ్మద్ ఆరిఫ్‌ను కాన్పూరులో అదుపులోకి తీసుకున్నారు. ఇతడికి ఇటీవల అరెస్టయిన డాక్టర్ షాహిన్‌తో దగ్గర సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ నిత్యం టచ్‌లో ఉండినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. మరోవైపు ఎర్రకోట ఘటనలో మరణించిన వారి, చావుబతుకుల మధ్య ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులు పడుతున్న క్షోభ హృదయవిదారకం. మృతుల శరీర భాగాలను గుర్తులు లేదా ఆభరణాలను బట్టి గుర్తించాల్సిన దుస్థితి ఏర్పడటం ఎంతటి విషాదం! ఇంతటి అమానుష కాండను ప్రపంచమంతా ముక్తకంఠంతో ఖండించింది. ఈ మారణ హోమానికి బాధ్యులను అత్యంత కఠినంగా శిక్షించాల్సిందే.

2లో

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్



- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ నిర్మాణం
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 13 : హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడి దారులకు ఉత్తమ గమ్యస్థానమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. భారతదేశంలో పెట్టుబడు లకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గృమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను

2లో

# సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్



- ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో పూర్తికాని విచారణ
- మరోమారు సుప్రీంలో కేసు వేసిన బిఆర్ఎస్
- సోమవారం విచారణ చేపడతామన్న సుప్రీం

(ఆకాంక్ష న్యూస్)

న్యూఢిల్లీ, నవంబర్ 13 : తెలంగాణ రాజకీయాల్లో మరోమారు ఉత్కంఠత మొదలయ్యింది. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ విచారణలో స్పీకర్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని బిఆర్ఎస్ సుప్రీంలో కేసు దాఖలు చేసింది. అయితే అంతకు ముందే ఎమ్మెల్యేల ఫిరాయింపు విచారణపై స్పీకర్ సుప్రీంను గడువు కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో పార్టీ మారిన ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుతో పాటు అన్నింటిపై సోమవారం విచారణ జరుపుతామని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ కేసు రాష్ట్ర రాజకీయ భవిష్యత్తును, శాసనసభ పటిష్టతను ప్రభావితం చేయనుంది అనడంలో సందేహం లేదు. గతంలో ఒక పార్టీ నుంచి గెలిచి, మరో పార్టీలో చేరిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందనే

2లో

# మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

**- పరువునష్టం కేసు ఉపసహరించుకున్న నాగార్జున**

(ఆకాంక్ష న్యూస్)




హైదరాబాద్, నవంబర్ 13 : తెలంగాణ మంత్రి కొండా సురేఖపై వేసిన పరువు నష్టం దావా కేసును ప్రముఖ సినీ హీరో నాగార్జున వెనక్కి తీసుకున్నారు. తమ కుటుంబంపై సురేఖ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వేసిన పరువు నష్టం దావా కేసును ఉపసంహరించుకున్నట్లు నాగార్జున వెల్లడించారు. గతంలో నాగచైతన్య- సమంత విడాకులపై మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2 అక్టోబరు 2024న హైదరాబాద్ మీడియాతో మాట్లాడిన మంత్రి సురేఖ.. నాగచైతన్య-సమంత విడాకులకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆరే కారణమంటూ సంచలన

2లో

### తెలంగాణ టెట్
# నోటిఫికేషన్ విడుదల

(ఆకాంక్ష న్యూస్)




హైదరాబాద్, నవంబర్ 13 : తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల యింది. నవంబర్ 15వ తేదీ నుంచి అభ్యర్థుల నుంచి ఈ దరఖాస్తులు స్వీకరిస్తారు. ఈ దరఖాస్తులు స్వీకరణకు తుది గడువు నవంబర్ 29వ తేదీతో ముగియనుంది. జనవరి 3 నుంచి 31వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ గురువారం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 2025

2లో



# హైదరాబాద్‌లో హై అలర్ట్

- సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు
- పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 13 : భాగ్యనగరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన బాంబు పేలుళ్ల నేపథ్యంలో మెట్రో నగరాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. బస్టాండ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు , శంషాబాద్ ఎయిర్ పోర్టులలో విస్తృత తనిఖీలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో రైల్వే పోలీసులు తనిఖీలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌లో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో అధికారులు తనిఖీలు నిర్వహించారు. మతపరమైన ప్రాంతాలు, పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు జరుగుతున్నాయి. అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిటీ పోలీసులు ఆదేశాలు జారీ చేశారు. హోటల్స్‌పై పోలీసులు నిఘా పెంచారు. ఇక.. దేశంలో ఎక్కడ, ఏ

2లో

### ఆర్టీసీ ఆదాయ మార్గంలో
# పయనించేలా చేయండి



- కొత్త కాలనీలకు బస్ సౌకర్యాలు కల్పించాలి
- అధికారులతో సమిక్షలో మంత్రి పొన్నం ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 13 : ఆర్టీసీ రెవెన్యూ పెంచేందుకు మార్గాలు అన్వేషించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధి కారులతో నిర్వహించిన సమిక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త కాలనీలకు బస్సు రూట్‌లు పెంచేలా అధ్యయనం చేయాలన్నారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని చెప్పారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆరంఘర్‌లో బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాల ను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని వివరించారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మహాలక్ష్మి పథకం వచ్చిన తర్వాత సంక్షోభంలో ఉన్న ఆర్టీసీ క్రమక్రమంగా లాభాల బాటలోకి వస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి నెల వారిగా వస్తున్న మహాలక్ష్మి టికెట్ ఆదాయమే కాకుండా అదనపు ఆదాయంపై దృష్టి సాధించాలని సచివాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ సిబ్బందికి సూచిం చారు. తాజాగా ఉన్నతాధికారులతో సమిక్షా

2లో

### ప్రభుత్వ పాఠశాలల్లో
# ఫీజులు కడతా

- విద్యార్థుల టెన్త్ పరీక్ష ఫీజు చెల్లిస్తానన్న కిషన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్ 13 : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తన ఉదారతను చాటుకు న్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎస్ఎస్‌సీ బోర్డు పరీక్ష ఫీజును తానే కడతానని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఎంపీగా తనకు వచ్చే వేతనం నుంచి భరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అందించిన అంత్యోదయ స్ఫూర్తితోనే

2లో

# అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం



**- సోయాబీన్, మొక్కజొన్న, పత్తి కొనుగోళ్లలో సడలింపులు ఇవ్వాలి**

**- కేంద్రానికి మరోమారు లేఖ రాసిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 13 : సోయాబీన్, మొక్కజొన్న, పత్తి

2లో

# జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

- రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారు
- రూ.3.48వేల కోట్ల అప్పులతో ఆర్థిక అత్యాచారం
- సిఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ దాసోజు విమర్శలు

(ఆకాంక్ష న్యూస్)



హైదరాబాద్, నవంబర్ 13 : ఎన్ని అక్రమాలు చేసినా జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కీలక వ్యాఖ్యలు చేశారు. బైపోల్స్‌లో ఎంఐఎం కూడా అక్రమాలకు పాల్పడి కాంగ్రెస్‌కు సహకరించిందని ఆరోపించారు. పోలీసులు బోగస్ ఓటింగ్‌కు సహకరించటం ప్రత్యక్షంగా చూశామన్నారు. కాగ్ రిపోర్ట్ సీఎం రేవంత్ రెడ్డి బట్టలు విప్పేసిందన్నారు. అప్పులు భారీగా

2లో

# జూబ్లీహిల్స్ ఫలితంతో రాజకీయ పార్టీల భవిష్యత్

**- హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి - గెలుపుపై ఎవరి అంచనాలు వారివే**

**- ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం**

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 13 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం మరో 24 గంటల్లో తేలనుంది.అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం నెలకొంది. పార్టీ అభ్యర్థి గెలుపు ఖాయమని ధీమాలో అధికార కాంగ్రెస్ ఉంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రాజకీయ పార్టీల భవిష్యత్ తేల్చనుంది. సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్ , ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడింది. బీజెపి కూడా గెలిచి తీరాలన్న పట్టుదలతో పోరాడింది. సుమారు నెలరోజుల పాటు పార్టీలు తమ నాయకత్వాన్ని నియోజకవర్గంలో మోహరించాయి. సాధారణంగా ఎక్కడైనా ఉప ఎన్నికలో భారీగా పోలింగ్ శాతం నమోదు అవుతుంటుంది. కానీ జూబ్లీహిల్స్‌లో మాత్రం ఒక్క శాతమే ఓటింగ్ పెరగడంతో.. గెలుపు ఎవరిని వరిస్తుందా అనేది తెలియని పరిస్థితి. తామే గెలుస్తామంటూ కాంగ్రెస్ పార్టీ, కాదు కాదు తామే గెలుస్తామంటూ బీఆర్ఎస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. సర్వేలు అన్నీ తమ వైపే ఉన్నాయని కాంగ్రెస్ నేతలు చెబుతుండగా.. సైలెంట్ ఓటింగ్ జరిగిందని.. తద్వారా తమ విజయం ఖాయమని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. మొత్తంగా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పని పరిస్థితి. ఇప్పటికే అధికారులు ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తిచేశారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియంలో లెక్కింపు ప్రారంభం కానుంది. పది రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉప ఎన్నికలో లక్షా 94 వేల 632 ఓట్లు పోలయ్యాయి. వీటిని పది రౌండ్లుగా 42 టేబుళ్లపై లెక్కింపు జరుపనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, ఆ తర్వాత 103 హోం ఓటింగ్‌లను లెక్కించిన తర్వాత ఈవీఎంల్లోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. సాధారణంగా 14 టేబుళ్లపై కౌంటింగ్ జరుగుతుంది. ఉప ఎన్నిక కావడం, ఉద్యోగులు అందుబాటులో ఉండడంతో ఎక్కువ టేబుళ్లు ఏర్పాటు చేసి త్వరగా లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తున్నది. ఉదయం 8 గంటలకు ప్రారంభమయ్యే ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని మొత్తం 10 రౌండ్లుగా కొనసాగించ నున్నారు. ఒక్కో రౌండ్ వారీగా ఫలితాలను వెల్లడించనున్నారు. ఎన్నికల బరిలో 58 అభ్యర్థులతో పాటు నోటాకు పోలైన ఓట్ల సంఖ్యను అధికారులు వెల్లడించనున్నారు. కాగా కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. దీనికితోడు సీసీ కెమెరాలతో పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24గంటల పహారా ఉండనుంది. స్టేడియానికి 100 మీటర్ల మేరలో ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు తెలిపారు. ఎన్నిక ఏదైనా మా వైఖరిలో తేడా ఏమీ ఉండదని జూబ్లీహిల్స్ ఓటర్ మరోసారి నిరూపించారు. ప్రతిసారీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోలింగ్ 50 శాతానికి మించడం లేదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా.. తాజాగా ఉప ఎన్నికలో 48.49 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. ఇక్కడ కేవలం ఒక్కశాతం మాత్రమే పోలింగ్ శాతం పెరగడం గమనార్హం. ఉప ఎన్నిక సమయానికి నియోజకవర్గంలో మొత్తం 4.01 లక్షల ఓటర్లు ఉండగా.. లక్షా 94వేల 631 మంది మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు. కేవలం 48.49 శాతం పోలింగ్ మాత్రమే నమోదు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లో ఉండే ఓటర్లు ఓటేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో ఉన్న ఓటర్లు చాలావరకు ఓట్లు వేయనట్లు తెలుస్తోంది. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. అయితే పోలింగ్ శాతం తగ్గడానికి కారణాలు లేకపోలేదని విశ్లేషకుల అంచనా.. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, ఓటింగ్ శాతం పెంచడంలో అధికారుల ప్రచార లోపం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం అయ్యాయనే ఆరోపణలున్నాయి.

## అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం

మొదటిపేజీ తరువాయి

కొనుగోళ్లలో సమస్యలపై కేంద్రానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి లేఖ రాశారు. 'మొంథా' తుఫాను, అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం జరిగిందని, రైతులకు ప్రత్యేక సడలింపులు ఇవ్వాలని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అలానే సోయాబీన్ ఎఫ్ఏక్యూ ప్రమాణాల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి తుమ్మల కోరారు. వర్షాల ప్రభావంతో గింజల్లో రంగు మారడం, ముడతలు వచ్చాయి. ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు పంటల నాణ్యత సడలింపు ఆదేశాలు ఇవ్వాలని కేంద్రాన్ని మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్రంలో 3.66 లక్షల ఎకరాల్లో సోయాబీన్ సాగు చేశారని, ఎకరాకు 7.62 క్వింటాళ్ల సగటు దిగుబడి వచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 48,757 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేయడంతో 14,519 మంది రైతులకు లాభం చేకూరిందని మంత్రి తెలిపారు. కనీస మద్దతు ధర కింద మొత్తం 16.85 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలుకు ఔంఈఇఆ, ఔఅఅఈ సంస్థలకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పత్తి కొనుగోళ్లలో ఎకరాకు 7 క్వింటాళ్ల పరిమితి అనేది రైతులకు నష్టం చేకూరుస్తుందని, ఆ పరిమితిని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పత్తి తేమ శాతం సడలించి, ఎకరాకు 11.74 క్వింటాళ్ల దిగుబడి ఆధారంగా కొనుగోలు కొనసాగించాలని కేంద్రానికి సూచించారు. పత్తి మొక్కజొన్న, సోయాబీన్ రైతులకు రక్షణ కల్పించేందుకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ధర్మమే గెలుస్తుంది

మొదటిపేజీ తరువాయి

తెచ్చిన రేవంత్.. ఆర్థిక అత్యాచారానికి పాల్పడ్డారంటూ వ్యాఖ్యలు చేశారు. అనుభవం లేని ముఖ్యమంత్రి ఉంటే.. ఇంతకంటే ఏం జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి.. రియల్ ఎస్టేట్‌ను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. హైడ్రా పేరుతో ఆర్ఆర్ టాక్స్‌తో దోపిడీ జరుగుతుందని ఆరోపణలు గుప్పించారు. రెండేళ్ళల్లో రూ.3.48వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. పార్టీ ఫిరాయింపుల విచారణ సందర్భంగా సందర్శకులు, మీడియాపై నిషేధం సరికాదని అన్నారు. ఇది అసెంబ్లీ స్పీకర్, ముఖ్యమంత్రి రేవంత్ సొంత వ్యవహారం కాదని చెప్పుకొచ్చారు. దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఉంది వ్యవహారం అంటూ కామెంట్స్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు , మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్సీలకు ప్రవేశాన్ని నిషేధించడం ఏంటని ప్రశ్నించారు. కేసు వాదిస్తున్న అడ్వకేట్లను సెల్ ఫోన్‌లు తీసుకురావద్దని హుకుం జారీ చేయటం సరికాదన్నారు. స్పీకర్ కార్యాలయం విడుదల చేసిన బులెటిన్ రాజ్యాంగ విరుద్ధమన్నారు. సుప్రీంకోర్టులో ఫుల్ బెంచ్ వాదనలు జరిగినప్పుడు కూడా సెల్ ఫోన్లు అనుమతిస్తారని తెలిపారు. తక్షణమే బులెటిన్ ఎత్తి వేయాలని స్పీకర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. ఫిరాయింపు విచారణను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా ప్రజలు ప్రత్యక్ష్యంగా వీక్షించే అవకాశమివ్వాలని డిమాండ్ చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేల వాదనల గురించి ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరముందని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ వ్యాఖ్యలు చేశారు.

## పెరుగుతున్న చలి తీవ్రత

మొదటిపేజీ తరువాయి

నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో ఎన్నడూ లేనట్టుగా చలి తీవ్రత బాగా పెరిగింది. ఒక్కసారిగా కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. మరికొన్ని రోజులూ ఇదే పరిస్థితి ఉంటుందని, చలి మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్రం తీవ్ర చలి ప్రభావిత జోన్‌లో ఉందని ఈసారి కూడా అదే పరిస్థితి ఉంటుందని వాతావరణ నిపుణులు తెలిపారు. కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల వరకు పడిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. ఇక చలి వాతావరణంలో జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మూడు, నాలుగు రోజులుగా శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు, జ్వరాలతో ఆస్పత్రులకు వస్తున్న రోగుల సంఖ్య పెరుగుతోందని చెబుతున్నారు.రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత మరింతగా పెరుగుతుందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాత్రిపూట కనిష్ట ఉష్ణోగ్రతలు 8.5 డిగ్రీల నుంచి 12.5 డిగ్రీల మధ్య నమోదవుతాయని పేర్కొంది. చలి తీవ్రతకు సంబంధించి మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల లోపునకు పడిపోవచ్చని హెచ్చరించింది. మిగతా అన్ని జిల్లాల్లో 10-12.5 డిగ్రీల మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కాగా, చలి తీవ్రతతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏజెన్సీ గ్రామాలు వణికిపోతున్నాయి. ఉదయం 9 గంటల వరకు కూడా పొగ మంచు కమ్ముకుంటోంది. ÷ూష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

## ఆర్టీసీ ఆదాయ మార్గంలో పయనించేలా చేయండి

మొదటిపేజీ తరువాయి

సమావేశం ఏర్పాటు చేశారు. ఆర్టీసీ లో ఇప్పటి వరకు మహిళలాలు 237 కోట్ల జీరో టికెట్ ఉపయోగించుకున్నారని తెలిపారు. 7980 కోట్ల రూపాయలు ఆర్టీసీ కి ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. టికెట్ ఆదాయంతో పాటు టికెట్ యేతర ఆదాయంపై దృష్టి సారించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ అధికారులకు దిశా నిర్దేశర చేశారు. ఆర్టీసీ బస్సులు ,బస్ స్టేషన్ లలో / టీమ్ మిషన్ ల ద్వారా వచ్చే టికెట్ పై అడ్వటంల్గ÷ఙ్మెంట్స్ ద్వారా ఆదాయాన్ని మరింత పెంచాలని సూచించారు. ప్రస్తుతం నష్టాల్లో కొనసాగుతున్న తాండూరు, వికారాబాద్, బీహెచ్ఈఎల్, మియాపూర్, కుషాయిగూడ, దిల్‌సుఖ్‌నగర్, హాకింపేట్, రాణిగంజ్, మిధానితో పలు డిపోలు నష్టాల బారిన పడటానికి కారణాలు, స్థానిక పరిస్థితులు ఆయా డిపోలు లాభాల బాట పట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేక కమిటీ వేయాలని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి నీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ప్రయాణికులకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుకునేలా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలో ఇప్పటికే 500 వరకు ఎలక్ట్రిక్ర్ బస్సులు నడుస్తున్నాయి. పీఎం ఈ -డ్రైవ్ కింద హైదరాబాద్ కి కేటాయించిన 2 వేల బస్సులు విడతల వారిగా రానుండడంతో అందుకు సంబంధించిన ఛార్జింగ్ స్టేషన్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు.

## జూబ్లీహిల్స్ కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. 407 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ఓట్లు లెక్కిస్తాం. మొత్తం 58 మంది అభ్యర్థులు ఉన్నందున ప్రత్యేక అనుమతి తీసుకుని లెక్కింపునకు 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలో కౌంటింగ్ పూర్తిచేస్తామని తెలిపారు.. కౌంటింగ్‌కు మొత్తం 186 మంది సిబ్బందిని కేటాయించాం. ఫలితాలను ఎప్పటికప్పుడు ఈసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. మీడియాకు ప్రత్యేకంగా ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి ఫలితాలను వెల్లడిస్తామని చెప్పారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద 250 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని నగర జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్ తెలిపారు. 15 ప్లాటూన్ల సిబ్బందిని రప్పిస్తున్నామన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉంటుందని.. అనుమతి ఉన్నవారు మాత్రమే లెక్కింపు కేంద్రం వద్దకు రావాలని సూచించారు. శాంతిభద్రతలకు భంగం వాటిల్లితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే ఓట్ల లెక్కింపు సందర్భంగా సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఫీజులు కడతా

మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. పదో తరగతి పరీక్షలు రాయనున్న విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ అంశంపై హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందనకు రాసిన లేఖను ఆయన 'ఎక్స్'లో షేర్ చేశారు. ఏ ఖాతాలో ఈ మొత్తాన్ని డిపాజిట్ చేయాలనే విషయాన్ని తనకు తెలియజేయాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే, పాఠశాలల వారీగా పదో తరగతి విద్యార్థుల వివరాలు, ఎంత మొత్తాన్ని జమ చేయాలనే వివరాలను కూడా తెలియజేయాలన్నారు. ఇదిలావుంటే కరీంనగర్‌లో ఇంతకుముందే ఇదే విధానాన్ని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రకటించారు.

## హైదరాబాద్‌లో హై అలర్ట్

మొదటిపేజీ తరువాయి

ప్రాంతంలో పేలుళ్లు జరిగినా వాటి మూలాలు హైదరాబాద్‌లో ఉండటం తీవ్ర కలకలం రేపుతున్న విషయం. ఎన్ఐఏ, వివిధ రాష్ట్రాలకు చెందిన పోలీసులు రాష్ట్రంలో తనిఖీలు చేయగా.. అనుమానిత వ్యక్తులు పట్టుబడటం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల రాజేంద్రనగర్‌లో ఉగ్రవాద ఆరోపణలతో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్‌ను గుజరాత్ ఏటీఎస్ పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. గత అర్ధరాత్రి సయ్యద్ ఇంట్లో సోదాలు జరిపిన గుజరాత్ పోలీసులు.. పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ÷ూగా... రెండు రోజుల క్రితం ఢిల్లీలో భారీ పేలుడు ఘటన దేశాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ఎర్రకోట మెట్రోస్టేషన్ సిగ్నల్ వద్ద నిలిచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోగా.. అనేక మంది తీవ్రంగా గాయపడ్డారు. ఢిల్లీ బ్లాస్ట్‌తో దేశవ్యాప్తంగా మెట్రో నగరాల్లో హైఅలర్ట్ కొనసాగుతోంది.

## తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

మొదటిపేజీ తరువాయి

ఏడాదికి సంబంధించి తొలి విడత టెట్ నోటిఫికేషన్ గత జూన్‌లో విడుదల చేశారు. ఇప్పటికే పరీక్షలు పూర్తి చేయగా.. జులై 22న ఫలితాలు సైతం వెల్లడించారు. తాజాగా రెండో విడత టెట్ నోటిఫికేషన్ గురువారం విడుదల చేశారు. ఇక ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్‌లో అర్హత సాధించాలంటూ ఇప్పటికే సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో తమ ఉద్యోగాల్లో కొనసాగాలంటే.. టీచర్లంతా ఈ టెట్ పాస్ కావాల్సి ఉంది. ఈ పరీక్షకు శుక్రవారం ( నోటిఫికేషన్ విడుదల చేస్తారు. శనివారం నుంచి నవంబర్ 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహించాల్సి ఉండగా.. ఈ ఏడాది జూన్‌లో తొలి విడత పరీక్షలు నిర్వహించి.. జులై 22న ఫలితాలు వెల్లడించిన విషయం తెలిసిందే. రెండో విడత టెట్‌కు శనివారం నుంచి దరఖాస్తుల ప్రక్రియ మొదలుకానుంది.

## మంత్రి కొండా సురేఖ క్షమాపణలు

మొదటిపేజీ తరువాయి

కామెంట్స్ చేశారు. తెలంగాణ రాజకీయాల్లో ఈ కామెంట్స్ తీవ్ర దుమారం రేపాయి. మంత్రి వ్యాఖ్యలపై సీరియస్ అయిన నటుడు నాగార్జున పరువు నష్టం దావా కేసు వేశారు. క్రిమినల్ చర్యలు తీసుకోవాలని పిటిషన్ వేశారు. కేసుపై నాంపల్లి స్పెషల్ కోర్టు గురువారం విచారణ చేపట్టింది. అయితే, కొండా సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పడంతో కేసును విత్ డ్రా చేసుకున్నారు నాగార్జున. కాగా, ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా అక్కినేని కుటుంబానికి రెండుసార్లు క్షమాపణ చెప్పారు మంత్రి కొండా సురేఖ. ఈ క్రమంలో మంత్రి కొండా సురేఖపై వేసిన క్రిమినల్ దావాను ప్రముఖ నటుడు నాగార్జున ఉపసంహరించుకున్నారు. నాగార్జున కుటుంబంపై తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ ఎక్స్‌లో పోస్టు చేశారు. నాగార్జున, ఆయన కుటుంబాన్ని బాధ పెట్టాలనే ఉద్దేశంతో నేను ఆ వ్యాఖ్యలు చేయలేదు. వారిని ఇబ్బందిపెట్టాలని కాని, వారి పరువు-ప్రతిష్టలకు భంగం కలిగించాలన్నది కాని నా ఉద్దేశం కాదు. నాగార్జున కుటుంబంపై నేను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు ఉంటే అందుకు చింతిస్తున్నా. నా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని పేర్కొన్నారు. ఈ క్రమంలో మంత్రిపై దాఖలు చేసిన పరువునష్టం కేసును ఉప సంహరించుకుంటున్నట్టు నాగార్జున తెలిపారు.

## సుప్రీం ఆదేశాలను పాటించని స్పీకర్

మొదటిపేజీ తరువాయి

దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ కేసులో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రస్తావన కూడా ఉండడం, ఈ విచారణకు మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. సోమవారం విచారణకు రానున్న ఈ కేసులో.. ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే దానిపై రాజకీయ వర్గాల్లో భారీ ఉత్కంఠ నెలకొంది. ఈ తీర్పు.. భవిష్యత్తులో రాజకీయ నాయకులు పార్టీలు మారే విధానాన్ని, ఫిరాయింపులకు పాల్పడే ధోరణిని పూర్తిగా మార్చేసే అవకాశం ఉంది. కేసు ప్రాధాన్యత నేపథ్యంలో సుప్రీంకోర్టు ఇవ్వబోయే తుది తీర్పు.. ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు, ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఒక కఠినమైన హెచ్చరికగా మారుతుందో లేదో వేచి చూడాలి.

## ఫరీదాబాద్ మాడ్యూల్‌లో మరో డాక్టర్

మొదటిపేజీ తరువాయి

గత పదేళ్లలో పుల్వామా, పహల్గాం తదితర భారీ ఉగ్రవాద దాడులు జమ్ముకాశ్మీర్‌లో జరిగాయి. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడికి ప్రతిస్పందనగా కేంద్రం 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. మతపరమైన విభజన రగిలించడానికే ఉగ్రఘాతుకం జరిగిందని 'పహల్గాం' ఘటన రుజువు చేసింది. దేశ చరిత్రలో ఎన్నడూ లేనంతగా 2,900 కిలోల భారీ పేలుడు పదార్థాలను మూడు రాష్ట్రాల పోలీసులు సంయుక్తంగా స్వాధీనం చేసుకుని, ముగ్గురు వైద్యులుసహా ఎనిమిదిమందిని అరెస్టు చేసిన తరువాత రోజే ఢిల్లీలో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. దేశవ్యాప్తంగా ఇటువంటి నెట్‌వర్క్‌లు వేళ్లూనుకోవడం ఆందోళనకరం. పేలుడు పదార్థాలు, ఉగ్రవాద స్థావరాల లోగుట్టును ఛేదించడం ప్రభుత్వ కర్తవ్యం. అందుకు ఎంతటి మూల్యమైనా చెల్లించాల్సిందే. హస్తినలో విస్ఫోటానికి ఆత్మాహుతి బాంబర్ కారణమని, అదే కారులో మరొకరు ఉన్నారని ప్రాథమిక నివేదికలు చెబుతున్నాయి. దేశాన్ని విచ్ఛిన్నం చేసే ఎత్తుగడలు, హిందూ మతంపై విద్వేషాన్ని వ్యాపింపజేసే వాతావరణం గత పదేళ్లలో బాగా పెరిగింది. విద్వేషం పెంచే ధోరణులను అడ్డుకోవాలి.

# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ భారత దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే లండన్, టోక్యో, దుబాయి, సియోల్ రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని సీఎం అన్నారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, రేడియల్ రోడ్లు, ట్రిపుల్ ఆర్ మధ్య మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల పురోగతిని వివరించిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చైనా 1 మోడల్‌కు గ్లోబల్ సమాధానం తెలంగాణ అవుతుందని అన్నారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి ఐవీ లీగ్ విశ్వవిద్యాలయాలు హైదరాబాద్‌లో ఆఫ్‌షోర్ క్యాంపస్‌లు ఏర్పాటు చేస్తే తక్కువ ఖర్చు, సులభమైన వీసా విధానాలతో దక్షిణాది దేశాల విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రపంచ స్థాయి విద్యా సంస్థలను ఆహ్వానించారు. భారతదేశంలో రోడ్లకు ఎక్కువగా నేతల పేర్లు ఉంటాయని హైదరాబాదులో ఆ ట్రెండ్ ను మార్చాలని తాము అనుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ముఖ్యమైన రోడ్లకు గూగుల్, మెటా, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి కంపెనీ పేర్లను పెడతామని సీఎం అన్నారు. హైదరాబాద్‌లో రోడ్లకు నేతల పేర్లు పెట్టే ట్రెండ్ మార్చి.. ప్రముఖ కంపెనీల పేర్లు పెట్టాలని భావిస్తున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. హార్వర్డ్, స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్ వంటి విశ్వవిద్యాలయాలు తెలంగాణలో క్యాంపస్‌లు ఏర్పాటు చేయాలని సీఎం ఆహ్వానించారు. అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన మొదటి ప్రాధాన్యత అని వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారనుందన్నారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సీఎం వివరించారు. అద్భుతమైన మౌలిక వసతులతో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సదస్సు ప్రారంభంలో తెలంగాణరైజింగ్ 2047 విజన్ ను ప్రదర్శించారు. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం ఢిల్లీలో వార్షిక సమావేశంలో విశేష ఆదరణ పొందింది. గ్లోబల్ ఇన్వెస్టర్లకు పెట్టుబడుల అవకాశాలు వివరించిన సీఎం ప్రసంగం, అంతర్జాతీయ వ్యాపార వర్గాలను ఆకట్టుకుంది.



## వివాహ మహోత్సవాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షులు

ఓదెల. నవంబర్ 13(ఆకాంక్ష) : పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో నిర్వహించిన వివాహ మహోత్సవాలకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన్ను గ్రామస్థులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ, వివాహం అనే పవిత్ర బంధం మనసుల కలయికతో పాటు కుటుంబాల ఏకతకు ప్రతీక అని పేర్కొన్నారు. వివాహ బంధంలోకి అడుగుపెడుతున్న వధూవరులు సద్గుణాలతో, పరస్పర గౌరవ భావనతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఓదెల మండల ప్రధాన కార్యదర్శి పుల్లూరి సదయ్య గౌడ్, పార్టీ నాయకులు డాక్టర్ తాజ్, మాజీ సర్పంచ్ మటూరి వెంకటస్వామి, కొల్లూరి కుమార్, చిన్నలా రమేష్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు వివాహ వేడుకల్లో పాల్గొని ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకోవడమే కాక, గ్రామ ప్రజల అభ్యున్నతికి పార్టీ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. వివాహాల అనంతరం కర్రె సంజీవరెడ్డి స్థానిక ప్రజలతో క్షేమోపరి విచారణ చేశారు.

## ఓదెలలో పురుగుల మందు తాగి మహిళ ఆత్మహత్య

ఓదెల. నవంబర్ 13(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. మానసిక ఆందోళనతో పురుగుల మందు తాగిన వృద్ధ మహిళ మృతి చెందిన సంఘటన స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. వివరాల్లోకి వెళితే... ఓదెల కేంద్రానికి చెందిన రామినేని కనకమ్మ (67) అనే మహిళ కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక మానసిక ఒత్తిడితో బాధపడుతూ వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చెవులు సరిగా వినిపించకపోవడం, ఆరోగ్య సమస్యలు వెంటాడడం వల్ల తీవ్ర నిరాశకు గురై బుధవారం ఉదయం ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగినట్లు సమాచారం. తరువాత ఇంటికి వచ్చిన ఆమె కుమారుడు రామినేని కుమారస్వామి గమనించి, వెంటనే తల్లిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని చెబడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి మార్చారు. అయితే చికిత్స పొందుతూనే గురువారం ఉదయం ఆమె ప్రాణాలు విడిచారు. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు రామినేని కుమారస్వామి ఫిర్యాదు మేరకు పొత్కపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కనకమ్మ మృతి పట్ల ఓదెల గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.



## ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో ఆకాశదీపం మహోత్సవం

మెదక్, నవంబర్ 13 (ఆకాంక్ష ): కార్తీకమాసం సందర్భంగా పాపన్నపేట మండలం పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ ఏడుపాయల వన దుర్గ మాత ఆలయంలో గురువారం సాయంత్రం ఆకాశదీపం మహోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం వేళ ముందుగా వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ రాజగోపురం సన్నిధానంలో భక్తుల హర్షధ్వానాల మధ్య ఆకాశదీపం వెలిగించారు. దీపప్రజ్వలనతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి స్ఫూర్తితో కళకళలాడింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో,వేద పండితులు అయ్యప్ప స్వాములు మరియు వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు భారీగా పాల్గొన్నారు. ఆకాశదీపం వెలుగులతో ఏడుపాయల దేవస్థానం నిండి పోయి, కార్తీక మాసం ఉత్సవాలకు ఆరంభోత్సాహం అందించింది. ఆలయ ప్రాంగణంలో భక్తులు "జై వనదుర్గ మాత" నినాదాలతో మార్మోగించారు. మహిళలు, కుటుంబాలతో సహా భక్తులు దీపాలు వెలిగించి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించారు. ఆలయ అధికారులు భక్తుల సౌకర్యార్థం తాగునీరు, దీపధారలు, భక్తుల రాకపోకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఏడుపాయల వనదుర్గ ఆలయం సమీప ప్రాంతాలకే కాకుండా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని ఈవో తెలిపారు. కార్తీకమాసం నెల పొడవునా ప్రత్యేక పూజలు, దీపోత్సవాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## బెల్ట్ షాపులు, పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలి

### - ఎక్సైజ్ అధికారులకు బిఆర్ఎస్ యువజన నాయకుల వినతి



గోదావరిఖని. నవంబర్ 13 (ఆకాంక్ష): గోదావరిఖని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా కొనసాగుతున్న బెల్ట్ షాపులు, పర్మిట్ రూములపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ యువజన నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బిఆర్ఎస్ యువజన సంఘం అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ నాయకత్వంలో ప్రతినిధి బృందం ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుంచి కొత్తగా వైన్ షాపులు ఏర్పాటు కానున్న నేపథ్యంలో, గతంలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖను కోరుతున్నామన్నారు. ఎక్సైజ్ చట్టం 2012లోని రూల్ నంబర్ 24, 25 ప్రకారం వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న పర్మిట్ రూములు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పర్మిట్ రూముల్లో ఆహార పదార్థాల విక్రయం నిషేధం ఉన్నప్పటికీ, ఇప్పటికీ కిచెన్‌లు నడుస్తున్నాయి. ఇది చట్టానికి వ్యతిరేకం. అంతేకాదు, పట్టణాలు, గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నాయి. దీంతో యువత మద్యం వ్యసనంలో మునిగిపోతూ రాత్రివేళ రోడ్లపై హంగామాలు సృష్టిస్తున్నారు. రోడ్లపై సీసాలు పగులగొడుతూ, దారిన వెళ్లే వారిపై దాడులు జరుపుతూ ప్రజాశాంతికి భంగం కలిగిస్తున్నారు" అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే సమయంలో బెల్ట్ షాపుల మూసివేతతో ఇటువంటి అనైతిక చర్యలు 90 శాతం వరకు తగ్గవచ్చని వంశీకృష్ణ పేర్కొన్నారు. పర్మిట్ రూముల రద్దుతో యువత భవిష్యత్తును రక్షించవచ్చని, ఎక్సైజ్ శాఖ దీనిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన నాయకులు మడిశెట్టి రవి, ఎండి అతారుద్దీన్, బోట్ల పోషం, ఉదయ్, శ్రీనివాస్, యువరాజ్, గిరీష్, సచిన్, శివ తదితరులు పాల్గొన్నారు.

### లైసెన్స్ ఇప్పిస్తానని నమ్మబలికి

## రూ.10 లక్షలు దండుకున్న ఖాద్దర్ చొక్కా నేత...

### - రక్షణ విభాగంలో ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ప్రచారం...




నిఘా విభాగం ప్రత్యేక ప్రతినిధి : రామగుండం నియోజకవర్గంలో అధికార పార్టీ ఆధిపత్యం పేరుతో ప్రజలను మోసం చేసే నాయకుల అహంకారం, స్వార్థపూరిత చర్యలు ఇప్పుడు ప్రజల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతున్నాయి. పాలకుర్తి మండలానికి చెందిన ఒక అధికార పార్టీ నేత తాను చెప్పిన మాటే ధర్మం, తాను చెప్పిందే చట్టమని భావించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న వైనం ఆలస్యంగా బయట పడింది. వివరాల్లోకి వెళితే... సదరు నేత తాను రక్షణ విభాగంలో ఉన్న ఉన్నతాధికారులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నానని చెప్పి, హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తిని లైసెన్స్ ఇప్పిస్తానని నమ్మబలికి రూ. 10 లక్షలు దండుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. బాధితుడు తన సొమ్మును ఇవ్వమని అడిగినప్పుడు "నీ దిక్కున్న దగ్గర చెప్పుకో... నువ్వు నన్నేం చేయలేవు" అని బెదిరించినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే కాకుండా, తన కుమారుని పేరుతో మూడు లక్షల రూపాయల చెక్కు ఇచ్చి, మిగతా డబ్బులు త్వరలో ఇస్తానని చెప్పి మాట తప్పినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో సదరు నేతపై పాలకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీట్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికంగా "తాను చెప్పిందే రక్షకులు వింటారు, తాను నిర్ణయించిందే ఇక్కడ నడుస్తుందనే ప్రచారం చేసుకుంటున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంలో బాధితుడు సదరు నేతను కలసి డబ్బులు అడిగితే "నేను ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకో" అంటూ దౌర్జన్యంగా ప్రవర్తించినట్లు తెలిసింది. అంతే కాకుండా, కొంతమంది




యువతకు ఉద్యోగాలు పెట్టిస్తానని చెప్పి వారినుంచి కూడా భారీగా డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. రామగుండం నియోజకవర్గంలో ఇలాంటి నేతలు ఎవరి ఆధ్వర్యంలో ఇంత ధైర్యంగా వ్యవహరిస్తున్నారు...? అధికార పార్టీ పెద్దలు వీరి దౌర్జన్యాలను ఎందుకు పట్టించుకోవడం లేదని..? బాధితులు ప్రభుత్వ, పోలీసు ఉన్నతాధికారులు వెంటనే జోక్యం చేసుకొని న్యాయం చేయాలని, మోసపూరిత నేతపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఏది ఏమైనా, రామగుండంలో ఏమి జరుగుతుంది? అన్న ప్రశ్న ఇప్పుడు ప్రతి ఒక్కరి నోట మాటగా మారింది.

## విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో"పొలం బాట"కార్యక్రమం నిర్వహించిన విద్యుత్ శాఖ అధికారులు

వరంగల్/వర్ధన్నపేట/నవంబర్ 13 :వర్ధన్నపేట మండలంలోని విద్యుత్ సెక్షన్ పరిధిలోని రామవరం గ్రామంలో "పొలం బాట" కార్యక్రమంను విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డి ఈ. ఆనందం, ఏ డి ఈ నటరాజ్, ఏఈ తరుణ్, సిబ్బంది హాజరయ్యారు. వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు విద్యుత్ భద్రతపై అవగాహన కల్పిస్తూ, ఏ జి యల్ మోటార్లకు కెపాసిటర్ ఏర్పాటు అవసరం, దాని ద్వారా విద్యుత్ ఆదా, మోటార్ల సురక్షిత వినియోగం వంటి అంశాలను వివరించారు. అలాగే రామవరం %ూా%-10 వద్ద 63 నిర్వహణ, లైన్‌లో మూడు మధ్య స్తంభాల ఏర్పాటు, 1 %ూ% స్పాన్ మరియు 1 %ు% స్పాన్ నియంత్రణ పనులు విజయవంతంగా పూర్తిచేశారు. ఈ సందర్భంగా డి ఈ. ఆనందం మాట్లాడుతూ ు రైతులు విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి, సురక్షిత పద్ధతుల్లో మోటార్లు నడపడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.



## రామగుండంలో వార్డు అధికారులకు ట్యాబ్‌ల పంపిణీ

### - సాంకేతిక సహకారంతో ప్రజా సేవల వేగవంతం లక్ష్యం...

### - అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ

గోదావరిఖని,నవంబర్ 13 (ఆకాంక్ష): ప్రజలకు మున్సిపల్ సర్వీసులు మరింత సమర్థవంతంగా, వేగవంతంగా అందించాలనే ఉద్దేశంతో వార్డు అధికారులకు సాంకేతిక పరికరాలను అందజేసినట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణశ్రీ తెలిపారు. గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వార్డు అధికారులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జియో ట్యాగింగ్, సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు, యాప్ ద్వారా సమస్యల పరిశీలన, పరిష్కారం వంటి బహుళ సేవలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ట్యాబ్‌లు ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను వార్డు అధికారుల దృష్టికి నేరుగా లేదా ఫోన్ ద్వారా తీసుకురావాలని ఆమె కోరారు. తదుపరి కార్యక్రమంలో నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న నల్లా కనెక్షన్‌ల వివరాలు, ఫోటోలు, సంబంధిత డాక్యుమెంట్లను "అమృతమ్ యాప్"లో నమోదు చేసే విధానంపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వార్డు అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ సాంకేతిక చర్య ప్రజా సేవల నాణ్యత పెంపుకు దోహదం చేస్తుందని అధికారులు అభిప్రాయపడ్డారు.



## గట్టమ్మ వద్ద విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం

ములుగు జిల్లా, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): గురువారం ములుగు జిల్లా కేంద్రంలో గట్టమ్మ వద్ద 3 కోట్ల 62 లక్షల నిధులతో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణం కొరకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క గారు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ గారు,.,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారు,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలసి భూమి పూజ చేశారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి క్రీడాకారులు ఎంపిక



వరంగల్/వర్ధన్నపేట/ నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్ ): వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణులు సూరా అనుకావ్యంజలి, దాడి వైష్ణవి, తుమ్మ చందన, కీర్తి హారిక ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సీనియర్ వాలీబాల్ ఎంపిక పోటీలలో మెరుగైన ప్రదర్శన కనబరచి, 14 నుండి 16 తేదీలు మధ్య రంగారెడ్డి జిల్లా మేడ్చల్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలకు వరంగల్ మహిళా జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారిని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి, వాలీబాల్ కోచ్ జలగం రఘువీర్ ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లేపల్లి వీరస్వామి, వెల్లడించారు. క్రీడాకారులను ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమసు వేణు పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## వరంగల్ బస్టాండ్ నీట మునిగిన దుస్థితి, నాయకుల నిర్లక్ష్యం వీడి పనులు ప్రారంభించాలి - కర్నె రవీందర్



వరంగల్,నవంబర్ 14(ఆకాంక్ష న్యూస్) : వరంగల్ జిల్లా, రాష్ట్రంలో చారిత్రక ప్రాధాన్యత కలిగి, రెండో అతిపెద్ద నగరంగా పేరుగాంచినప్పటికీ, ఇక్కడ బస్టాండ్ సౌకర్యం లేక అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. కొంతకాలం క్రితం, బస్టాండ్ పనుల పురోగతి, ప్రారంభం కోసం బిజెపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన తర్వాత, అధికారులు మొక్కుబడిగా పనులు మొదలుపెట్టారు. అయితే, ఆ తర్వాత మళ్ళీ నిర్లక్ష్యం వహించడంతో పనులు ఆగిపోయాయి. దీని ఫలితంగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బస్టాండ్ ప్రాంగణం పూర్తిగా నీట మునిగి, చేపల చెరువుల మాదిరిగా, ఓ సముద్రాన్ని తలపిస్తోంది. స్థానిక జిల్లా నాయకులు కళ్ళు తెరిచి మరియు అధికారులు నిర్లక్ష్యం వీడి త్వరగా స్పందించి, బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## ధాన్యం డబ్బులు చెల్లింపులో జనగామ జిల్లా ఫస్ట్:కలెక్టర్




జనగామ టౌన్, నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): ఒక యాక్షన్ ప్లాన్ తో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ భాషా షేక్ అన్నారు ధాన్యం కొనుగోలు పురోగతిపై వివిధ శాఖలకు సంబంధించిన జిల్లా మండల గ్రామస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ ఖరీఫ్ సీజన్ కి సంబంధించి ధాన్యం డబ్బులు చెల్లింపులో రాష్ట్రస్థాయిలో జిల్లా మొదటి స్థానంలో ఉందన్నారు.



## మెడికల్ క్యాంప్ ప్రారంభించిన జనగామ కలెక్టర్

జనగామ టౌన్, నవంబర్13 (ఆకాంక్ష న్యూస్): జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్లో కలెక్టర్ ఉద్యోగులకు మీడియా మిత్రులకు గురువారం మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు ఈ క్యాంపు కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రారంభించి వైద్యులచే రక్త పరీక్షలు చేయించుకు న్నారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వైద్య సేవలను ఉద్యోగులు మీడియా మిత్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న నిత్యం నిఘా ప్రతినిధులు



వరంగల్/పర్వతగిరి, నవంబర్13 (ఆకాంక్ష న్యూస్): పర్వతగిరి మండలంలోని అన్నారం (దర్గా) గ్రామంలో ముస్లిం కుల సదర్ షేక్ మహబూబ్ అలీ మనుమడు షేక్ అరహాన్ జన్మదిన వేడుకలలో పాల్గొని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ షకీల్ నిత్యం నిఘా ప్రతినిధి బూర అశోక్ గౌడ్ అన్నదాత ఫర్టిలైజర్ శ్రీకాంత్ చిర్ర రాజు రావుల మధుకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరంగల్ నగరంలో 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞం

### నిర్వాహకులు వనమా సురేష్ వెల్లడి



వరంగల్,నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): ఈ నెల 15, 16 తేదీల్లో అఖిల విశ్వ గాయత్రీ పరివార్,గాయత్రీ తీర్థ్ శాంతికూజ్ హరిద్వార్ ఆధ్వర్యం లో వరంగల్ మహానగరంలో 108 కుండముల గాయత్రీ మహాయజ్ఞం నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని నిర్వాహకులు వనమా సురేష్,మార్గం సదానందం గురువారం మీడియాకు తెలిపారు.వరంగల్ హంటర్ రోడ్డులో గల గ్రీన్‌వుడ్ స్కూల్ వెనక బిఎస్‌కె గ్రౌండ్‌లో 15,16 తేదీల్లో రెండు రోజుల పాటు హోమాలు జరుగుతాయని తెలిపారు.లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ వేడుకకు హరిద్వార్ నుంచి 12 మంది పండితులు వస్తున్నారని తెలిపారు.దేశంలోని 24 వందల తీర్థాలలోని పవిత్ర మట్టి,జలాలతో నిండిన కలశాలను హోమాలు నిర్వహించే యాగశాలకు తీసుకువస్తున్నామన్నారు. ఈ నెల 15 శనివారం సాయంత్రం 3 గంటలకు పోతన విజ్ఞాన పీఠం నుంచి యాగశాలకు పురకలశంతో శోభాయాత్ర నిర్వహిస్తామని, సాయంత్రం 7 గంటలకు యాగశాలలో సమగ్ర దీప యజ్ఞం నిర్వహిస్తామని తెలిపారు.16న ఆదివారం ఉదయం 9 గంటలకు 108 హోమ గుండాలలో జరిగే గాయత్రీ మహాయజ్ఞంలో దాదాపు 3 వేల మంది పాల్గొంటారని పేర్కొన్నారని తెలిపారు.హోమంలో పాల్గొనే పురుషులు ధోవతి ఉత్తరీయం,మహిళలు పసుపు రంగు చీరలను ధరించి రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జె.ఎన్.శర్మ,ఎర్రం మనోహర్, నంచర్ల పరిపూర్ణాచారి,డాక్టర్ ఝూటాదర్,గాయత్రీ పరివార్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఐలవ్ ములుగుబ్యూటీఫ్ కేషన్ ఓపెనింగ్ మంత్రి సీతక్క





ములుగు జిల్లా,నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): మంత్రి సీతక్క మాట్లాడుతూ మన ములుగు జిల్లాల్లో హిస్టారికల్ గా ఉండే అటువంటి రామప్పను 13 కోట్ల తోటి శివుడికి సంబంధించిన ప్రతిమతో హైలాండ్ డెవలప్మెంట్ చేయడం జరుగుతుంది. సీతక్క చదువుకునే స్కూల్లో 52 లక్షల తోటి సైన్స్ ల్యాబ్ కూడా గర్ల్స్ హైస్కూల్లో ప్రారంభించడం జరిగింది అదేవిధంగా నియోజకవర్గంలో మైనార్టీ సోదరులు అత్యధికంగా ఉన్నారు దానికి అనుకూలంగా వారికి ఉన్నటువంటి స్వ %ా%త స్థలంలో '1కోటి 50 లక్షల రూపాయలతోటి కమ్యూనిటీ హాల్ ప్రారంభించడం జరిగింది . 2009 నుండి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నాకు సిడిఎఫ్ ఫండ్స్ వచ్చినప్పుడు ప్రహరీ గోడలకు మాత్రమే ఫండ్స్ ఇవ్వడం జరిగింది కానీ 2018 నుండి 2023 వరకు గత ప్రభుత్వం ఎమ్మెల్యే ఫండ్స్ ఇవ్వలేదు . దానికి చాలా బాధపడటంనా బాధను ప్రజలు అర్థం చేసుకున్నారు ఇప్పుడు 1 కోటి 50 లక్షలతో మైనార్టీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది మన ములుగులో ఐలవ్ ములుగు అని మంచి బ్యూటిఫికేషన్ ఓపెనింగ్ చేయడం జరిగింది జంగాలపల్లి జంక్షన్ దగ్గర రామప్పకు సంబంధించిన సింబల్ బ్యూటీఫ్ కేషన్ ఓపెన్ చేయడం జరిగింది . మరియు మేడారం పొయ్యే రోడ్లలో పస్రా కానీ తాడ్వాయి కానీఅక్కడ కూడా జంక్షన్ ఏర్పాటు చేస్తామని మంత్రి సీతక్క చెప్పారు ములుగు అనేది నేను పుట్టి పెరిగిన ప్రాంతం చివరిదాకా ఉ ఒడే ప్రాంతం కాబట్టి నాకు కష్టంలో నష్టంలో సుఖంలో నాకు ములుగు ప్రాంత ప్రజలతో అనుబంధం ఉంది మూడుసార్లు ములుగు నియోజక వర్గంలో ఎమ్మెల్యే అయిన ఇప్పుడు మంత్రి అయిన కాబట్టి ఈ ప్రాంత ములుగులో వెనకబడిన ప్రాంతమని అన్నిటికి అధికమించి ములుగు లో ఉండే రీసెర్చ్ ఉన్నా దానికి అనుగుణంగా డెవలప్మెంట్ ప్రణాళిక చేస్తాం అని ఐటి కంపెనీలు కూడా వస్తాయని వాటిని త్వరలో ప్రారంభిస్తామని మంత్రి సీతక్క చెప్పారు.

## రాజ్యాంగ సవరణ ద్వారానే రిజర్వేషన్లు కల్పించాలి

### -బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలి! -సీఎం వెంటనే ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి! -బీసీ జేఏసీ జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్! -బీసీ జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా!



ములుగు జిల్లా, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూన్) : విద్య,ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారానే కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్ లో పొంద పరచాలని బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం బీసీ జేఏసీ పిలుపులో భాగంగా ముంజాల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరితంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించడానికి తీసుకువచ్చిన రెండు బిల్లులతో పాటు ఆర్డినెన్స్ ను సైతం హైకోర్టు కొట్టి వేసిందని,న్యాయస్థానాల్లో బీసీ బిల్లులు నిలువని తెలిసినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ప్రయత్నం చేశారని ఆయన విమర్శించారు.రాజ్యాంగ సవరణ ద్వారానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం ఏకైక మార్గమని,అందుకు బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాలని ఆయన కోరారు.సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## కమ్యూనిటీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

ములుగు జిల్లా , జగ్గన్నపేట, నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం నుండి రూపాయలు 55 లక్షలతో గ్రామానికి కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు శంకుస్థాపన చేశారు. వారి వెంట ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గారు, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి గారు,ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ గారు,జిల్లా నాయకులు యూత్ నాయకులు మహిళ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ లోకీ కన్నాయి గూడెం మండలం నుండి ఒకరికి అవకాశం



ములుగు జిల్ల /కన్నాయి గూడెం ,నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్):కన్నాయి గూడెం: కల్లు గీత కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పనిచేస్తామని జిల్లా కమిటీ సభ్యులు తాటి లచ్చులు గౌడ్ అన్నారు. ఈమెరకు ఈనెల 8 న జరిగిన కల్లు గీత కార్మిక సంఘం జిల్లా మహా సభ లో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందనివారు అన్నారు. నా మీద నమ్మకం తో జిల్లా కమిటీ లోకి తీసుకున్నందుకు జిల్లా గౌరవ అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్. జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లకు మరియు జిల్లా లోని గీత కార్మికులకు అభినందనలు తెలిపారు..



## మేడారం జాతరకు 3,800 బస్సులు

### మంత్రి పొన్నం ప్రభాకర్!

హైదరాబాద్, నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): తెలంగాణలో రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే మేడారం మహాజాతరకు కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాక.. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చి వనదేవతలకు మొక్కులు సమర్పించుకుం టారు. ఈ నాలుగు రోజులు మేడారం జన సంద్రం అవుతుంది. దక్షిణాది కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరకు సమయం ఆసన్నమవు తోంది. వచ్చే సంవత్సరం అనగా 2026, జనవరి 28 నుంచి 31వరకు మేడారం జాతర జరగనుంది. ఈ క్రమంలో తెలంగాణ లోని రేవంత్ రెడ్డి,సర్కార్ మేడారం జాతర కోసం సర్వ సిద్ధం చేస్తోంది. రోడ్ల అభివృద్ధి, భక్తులకు కావాల్సిన వసతులు కల్పించేందుకు ఇప్పటికే భారీగా నిధులు విడుదల చేసింది. అలానే మేడారం వెళ్లే భక్తులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది.భక్తుల కోసం ఏకంగా 3,800 బస్సులను నడపనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈక్రమం లో గురువారం సచివాలయంలో ఆర్టీసీ ఉన్నంత అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని ఆయన సూచించారు.

# మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు

**- ఎయిర్పోర్ట్ పనుల్లో జాప్యం జరగకూడదు**

**- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి**



వరంగల్ , మామునూర్, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెరవేరబోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించారు. నక్కల పల్లి చెరువు, గాడిపల్లి చెరువులతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు. మామునూరు ఎయిర్పోర్ట్ పనుల్లో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా స్థల విస్తరణ పనులను ఎంపీ గారికి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక చొరవతో విమనాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకుపోతుందన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ / వర్ధన్నపేట/నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్ తండ్రి ఎద్దు బచ్చన్న మరియు మైనారిటీ నాయకులు మహమ్మద్ మైబ్ తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి అతనినీ పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఎద్దు సత్యనారాయణ,కమ్మగోని ప్రభాకర్ పోశాల వెంకన్న గౌడ్,చోటే,తాళ్లపల్లి శ్రీనివాస్, భాను ప్రసాద్, సమ్మయ్య, ఎద్దు రాజేంద్ర ప్రసాద్, గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, బుర్ల రవి, సమ్మేట యాకయ్య తో పాటు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



జనగామ జిల్లా /పాలకుర్తి నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి మండలానికి చెందిన 29 మంది నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు స్వంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య లక్ష్యమని,ప్రజల ఆర్థిక స్థితిని మెరుగుపరిచే దిశగా సీఎం రేవంత్ రెడ్డి గారు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని,అందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా గృహరహితులకు ఇళ్లు నిర్మించే అవకాశం కల్పించబడుతోందని,ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని,మరిన్ని అర్హులైన పేద కుటుంబాలను కూడా త్వరలోనే ఈ పథకంలో చేర్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# కార్తీక మాస వనభోజనాల కరపత్రం ఆవిష్కరించిన చిర్ర రాజు గౌడ్




హన్మకొండ, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): గోపా భవన్ ఆభరణంలో ఈనెల 16న ఆదివారం నాడు నిర్వహించబోయే గోపా 23వ కార్తిక వన భోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోపా హన్మకొండ, వరంగల్ జిల్లాల అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, బైరీ లక్ష్మీనారాయణ గౌడ్ లు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16న ఆదివారం రోజున 8గటలకు ఖిలా వరంగల్ మధ్యకోట చిల్డ్రన్ పార్క్ ఫోర్ట్ వరంగల్ ల్లో 23వ గోపా కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొంటున్నారని, కాబట్టి గౌడ ఉద్యోగస్తులు, గౌడ సంఘం నాయకులు, గోపా సభ్యులు కుటుంబ సమేతంగా పెద్ద సఖ్యలో ఈ హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉపాధికల్పించాలి






భద్రాచలం,నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లో భూములు కోల్పోయి ఉద్యోగాలు రాని ఆదివాసి భూ నిర్వాసితులకు ఉపాధి కల్పించాలని ఆలోచనతో శ్రీ చందా లింగయ్య దొర మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ,విలేజ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీ సొసైటీలు ఏర్పాటు చేసి మణుగూరు, పినపాక మండల ప్రజలకు ఈ యొక్క సొసైటీల ద్వారా ఆదివాసులకు ఉపాధి కల్పించాలని భద్రాచలం ఐటిడిఓ గారికి వినతి పత్రం ఇస్తూ... సొసైటీ ఏర్పాటుకు కావలసిన పత్రాలు ఇవ్వడం జరిగింది... ఈ యొక్క కార్యక్రమంలో జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు... భద్రాద్రి జిల్లా అధ్యక్షులు గొగ్గల ఆర్కే దొర జిల్లా కార్యదర్శి పూణెం జయ గోపాల్ పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను బిటిపిఎస్ ఆదివాసి భూ నిర్వాసితుల సమితి అధ్యక్షులు కుంజ వెంకటరమణ పూనెం విజయలక్ష్మి, ఏనిక మంగమ్మ, ఏనిక రజిని, తునికి సుజాత, బొగ్గం సమ్మక్క, వాగబోయిన వినోద్, చిడెం ఉషారాణి, పూణెం ఉష, సోడే సారమ్మ, పర్శిక వెంకటేశ్వర్లు, పండ నరసయ్య, మడకం శ్రీను, మండారి సతీష్, తాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్ సాధిస్తాం

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి -దేశ సంపదలో సమాన వాటా దక్కాలంటే బీసీలకు రిజర్వేషన్లు తప్పనిసరి - మాజీ శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదన చారి - ఢిల్లీ దిమ్మ తిరగేలా బీసీలు ఉద్యమించాలి**





హన్మకొండ,నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్): రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు అష్టాంగ కార్యక్రమాలలో భాగంగా విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్ సాధన కోసం... హన్మకొండలోని ఏకశిలా పార్క్ వద్ద బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన "బీసీల ధర్మ పోరాట దీక్ష" కార్యక్రమాన్ని జరిగింది. ఈ దీక్షను సామాజిక ఉద్యమ నాయకులు కూరపాటి వెంకటనారాయణ మహాత్మా జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి బీసీల ధర్మపోరాట దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో అగ్రవర్ణాలు కూడా వారి జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అనుభవిస్తుంటే, జనాభాలో సగభాగానికి పైగా ఉన్న బీసీలకు మాత్రం బీసీల జనాభా ప్రకారం రిజర్వేషన్లను కల్పించడంలో అగ్రవర్ణాల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తే, ఆధిపత్య కులాల పెత్తనం నడవదని భావించి బీసీల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇక నుండి బీసీలు చేసే ఉద్యమాలతో ఢిల్లీ పెద్దల దిమ్మ తిరగాలేనని ఆయన బీసీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంనికి మద్దత్తు తెలపడానికి వచ్చిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గించి, బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసి, భూగర్భంలో కలిసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదింపజేసిన బీసీ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది.. ఆలా ఐయ్యేతే బీజేపీ కాలగర్భంలో కలవడం ఖాయమన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాతో పాటు చట్టసభలలో రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ అనుకూలమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించేందుకు సిద్ధంగా ఉందని, కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. బీసీ ధర్మ పోరాట దీక్ష కు మద్దతూగా వచ్చిన, మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూనాచారి, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ గార్లు మాట్లాడుతూ... కామారెడ్డి డిక్లరేషన్ అంటూ, బీసీలకు రిజర్వేషన్లను కల్పిస్తామంటూ, ఎన్నికల ముందు వాగ్దానాలను ఇచ్చి బీసీల ఓట్లను దండుకొని రాష్టంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తూతూ మంత్రంగా కులగణన చేసి, బీసీలను మభ్య పెట్టేందుకు అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెడితే తాము మద్దతు ఇచ్చామని, అయినప్పటికీ రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్పించి, బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుందని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలంటే,అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవ తీర్మానం చేయడం ద్వారా చట్టబద్ధత కలుగదని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష నేతలతో ఢిల్లీకి వెళ్లి ప్రధానిని ఒప్పించాలని, లేకుంటే ఇండియా కూటమి పార్లమెంట్ సభ్యులతో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో పార్లమెంట్ ను స్తంభింపజేయాలని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ లు డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను కల్పించాల్సిన కేంద్రం అడ్డుకుంటుందని, రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి ఏ పోరాటం చేయకుండా కాంగ్రెస్ పార్టీ బీసీలను మభ్యపెడుతుందని వారు ధ్వజమెత్తారు. బీసీలంతా ఏకమై ప్రత్యేక తెలంగాణ ఉద్యమ తరహాలో ఏర్పడ్డ జేఏసీ మాదిరిగానే ప్రస్తుతం బీసీ జేఏసీ ఏర్పడిందని, అదే తెలంగాణ ఉద్యమ తరహాలో బీసీ జేఏసీని ముందుకు తీసుకెళుతున్న నాయకులకు తమవంతు పూర్తి సహకారం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీసీ జేఏసీ నాయకులు కూరపాటి వెంకట్ నారాయణ, డా. కూరపాటి రమేష్, వీరస్వామి, గడ్డం భాస్కర్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, ఎల్లయ్య, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్, చాపార్తి కుమార్ గాడ్గే, జాగృతి శ్రీశైలం, డాక్టర్ జగదీష్ ప్రసాద్, ఎర్రజు బిక్షపతి, చోళ్ళేటి కృష్ణమాచారి, గిరిబోయిన రాజయ్య యాదవ్, చంద మల్లయ్య, అరె కటిక సురేష్, వేముల మహేందర్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, గొట్టే మహేందర్, తేల్లా సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, మౌనిక తదితరులు ఈ దీక్ష లో పాల్గొన్నారు.

# కాబోయే నూతన వధువరులను ఆశీర్వదించిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు



జనగామ జిల్లా /పాలకుర్తి నవంబర్ ,13(ఆకాంక్ష న్యూస్) :పాలకుర్తి మండల కేంద్రంలో గల ప్రగతి విద్యాలయం కరస్పాండెంట్ వీరమనేని మంజుల-వెంకటేశ్వర్ రావు గార్ల కుమార్తె వర్ష-విష్ణు గార్ల నిశ్చితార్థం పాలకుర్తి మండల కేంద్రంలోని క్లాసిక్ గార్డెన్ లో జరగగా ఇట్టి వేడుకలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు.. ఈ వేడుకలో మండల అధ్యక్షులు నవీన్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాసరావు, పట్టణ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి కమ్మగాని నాగన్న, సీనియర్ నాయకులు వీరమనేని సోమేశ్వరరావు , యూత్ నాయకులు శ్రావణ్, వెంకట్, సురేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తొలగింపు ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి




భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): సమగ్ర శిక్ష ఉద్యోగులను టర్మినేట్ చేయాలని స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఎస్పీడీ) ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల వేణు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయం ముందు భోజన విరమణ సమయంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేసి, ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలని నినాదాలు చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు మాట్లాడుతూ..నాగర్ కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ఎంఆర్సీ (మండల విద్యా వనరుల కేంద్రం) నుంచి సాతాపూర్ ఉన్నత పాఠశాలకు చెందిన అటెండర్, విద్యార్థులను తీసుకువచ్చి పాఠ్యపుస్తకాలు తీసుకెళ్తున్న క్రమంలో ఆటో బోల్తా పడి విద్యార్థులు గాయపడిన ఘటనలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన స్థానిక ఎమ్మార్సీలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను బాధ్యులుగా చూపిస్తూ బుధవారం ఎస్పీడి జారీ చేసిన ఉత్తర్వులు చాలా బాధాకరమన్నారు. గత 19 సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో నిబద్ధతతో విద్యా వ్యవస్థ అభివృద్ధికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల పట్ల మానవత్వంతో ఉండాల్సింది పోయి ఇలా దోషులుగా చూపడం సరికాదన్నారు. ఈ ఉత్తర్వులు సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల్లో తీవ్ర నిరుత్సాహం, భయాందోళనలు, ఉద్యోగ భద్రతపై సందేహం కలిగించే పరిస్థితి సృష్టించాయన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మానవతా దృక్పథంతో ఆలోచించి తొలగింపు ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం భూపాలపల్లి జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు ఐఈఆర్పీ సదయ్య, ఎంఐఎస్ కోఆర్డినేటర్ చంద్రమౌళి, సీఆర్పీలు వసంత, అనిల్ కుమార్, మెసెంజర్ రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళపల్లిలో రవాణా శాఖ అధికారులు వాహనాల తనిఖీలు

**-పరిమితికి మించి కూలీలను తీసుకెళుతున్న రెండు వాహనాలు సీజ్**

**-రవాణా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేస్తాం**

**-ఏఆర్టీఓ సబ్ ఇన్స్పెక్టర్ సుందర్ నాయక్**



భూపాలపల్లి జిల్లా/ మొగుళ్ళపల్లి, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్): ఇటీవల కొంతకాలంగా కాలం చెల్లిన వాహనాలలో కూలీలను, ప్రయాణికులను తీసుకెళుతున్న వాహనాలు ప్రమాదాల బారిన పడి అనేకమంది మృత్యువాత పడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాలతో రవాణా శాఖ అధికారులు విస్తృత తనిఖీలు చేపట్టి..ఫిట్నెస్ లేకుండా, వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవర్ లైసెన్స్ లు, ఇన్సూరెన్స్, పొల్యూషన్ లాంటి పత్రాలు లేని వాహనాలను వెంటనే సీజ్ చేస్తున్నారు. శనివారం ఏఆర్టీఓ సుందర్ నాయక్ మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. పరిమితికి మించి ప్రయాణికులను, కూలీలను తీసుకెళ్లే వాహనాలను సీజ్ చేస్తామని, ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు తుక్కు పట్టిన టాటా మ్యాజిక్ లలో, ఆటోలలో విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్లడం లాంటి సంఘటనలతో అనేకచోట్ల ప్రమాదాలు జరిగి ఎంతోమంది విద్యార్థులు గాయపడుతుండగా..కొన్ని సందర్భాల్లో కొంతమంది విద్యార్థులు తమ ప్రాణాలను కోల్పోతున్నారని, ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిరంతరం ప్రైవేట్ పాఠశాలలకు తరలించే ఫిట్నెస్ లేని బస్సులపై, ఆటోలపై, టాటా మ్యాజిక్ లపై నిరంతరం నిఘా ఉంచి వాటిని ఎప్పటికప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పరిమితికి మించి కూలీలను తీసుకెళుతున్న రెండు వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఏఆర్టీఓ సుందర్ నాయక్ తెలిపారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన ప్రభుత్వం

**- వరదలో బురద రాజకీయాలు చేయడం సిగ్గుచేటు**

**- గతంలో ఫోటోలకు పరిమితమైన నేపథ్యం..**

**- ప్రమాదం జరిగిన అనతికాలంలో బాధితులకు సాయం అందించడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి కనపడింది - జిల్లా ప్రజల పక్షాన మీడియా సమావేశంలో ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు**




హన్మకొండ, నవంబర్ 13(ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య,ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ తొ కలసి వరదల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు ప్రభుత్వం సత్వరమే ఆర్థిక సహాయం అందిచడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. మొంథా తుఫాన్ కారణంగా హనుమకొండ, వరంగల్, కాజీపేట ప్రాంతాల్లో తీవ్రంగా దెబ్బతిన్న ప్రజల ఇళ్లకు ముఖ్యమంత్రి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, బాధితులకు అండగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారం అనతికాలంలోనే వరద సహాయం అందిస్తున్నామని అన్నారు . మొత్తం రెండు జిల్లాలకు గాను హనుమకొండ జిల్లాకు రూ. 7.03 కోట్లు, వరంగల్ జిల్లాకు రూ. 5.05 కోట్లు, మొత్తం రూ. 12.08 కోట్ల వరద సాయం మంజూరు చేయడం జరిగింది. ప్రత్యేకంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో 48 కాలనీలు నీట మునిగాయి. మొత్తం 4,790 ఇళ్లు వరద నీటిలో దెబ్బతిన్నాయి. ఆ నష్టానికి ప్రభుత్వం రూ. 7,18,50,000 నిధులు విడుదల చేసింది. ఈ సంఖ్యలు కేవలం అంకెలు కాదు ఇవి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని. అక్టోబర్ 31న వర్షాలు పడితే, నవంబర్ 11 నాటికే నిధులు నేరుగా మంజూరు చేయడం ఇది మా ప్రభుత్వ స్పందన ఎంత వేగంగా ఉందో చెప్పే సాక్ష్యం.

# లైసెన్స్ సర్వేయర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ (ఐఏఎస్) కు వినతి**



జనగామ జిల్లా /పాలకుర్తి నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్) :లైసెన్సుడ్ సర్వేయర్లకు గౌరవ వేతనం తోపాటు విధివిధానాలతో కూడిన గైడ్ లెన్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ జనగామ జిల్లా లైసెన్సుడ్ సర్వేయర్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్ బెన్ షాలోం, జిల్లా ఇన్స్పెక్టర్ (సర్వే శాఖ) మన్యంకొండ తదితరులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఐదు నెలల పాటు శిక్షణ కల్పించిందని, అనంతరం ఉత్తీర్ణత సాధించామని లైసెన్సులు జారీ చేసి చాలా రోజులు అవుతున్నా నేడు విధుల్లోకి రావాలని కోరగా, 133 మంది విధులు నిర్వహిండానికి నిరాకరించారన్నారు.. భూభారతి చట్టం అమల్లో భాగంగా లైసెన్సు సర్వేయర్ల వ్యవస్థను బలోపేతం చేస్తూ భూ వివాదాల సమస్యల పరిష్కారానికి తీసుకున్న నిర్ణయం గొప్పదని హర్షం వ్యక్తం చేశారు. తమ శ్రమకు తగ్గ ఫలితం కావాలని, నెలవారీ గౌరవ వేతన సదుపాయం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ సర్వేయర్లకు ఉపాధి కల్పించి గౌరవ వేతనం ఇప్పించి ప్రభుత్వ నియంత్రణలో ఉండే విధంగా జీవోను విడుదల చేయాలని విజ్ఞప్తి చేసి, వినతి పత్రం జిల్లా కలెక్టర్ కి అందజేశారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి

**మా ప్రాణాలు కాపాడండి..అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర వెల్లడి**





వరంగల్, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్) : తెలంగాణ రిటైర్డ్ ఎంప్లాయిస్ బకాయిల సాధన కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం హనుమకొండ బాల సముద్రం లోని ఏకశిలా పార్కు వద్ద మహా ధర్నా కార్యక్రమం రాష్ట్ర కో కన్వీనర్,జిల్లా అధ్యక్షుడు శ్రీదర్ల ధర్మేంద్ర అధ్యక్షతన నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంను కేయూ మాజీ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ,పూర్వ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్స్ సంఘం ప్రధాన కార్యదర్శి బాబురావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్రీధర్ల ధర్మేంద్ర.ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ మార్చి 2024 నుండి రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గతంలో కలెక్టర్ల ద్వారా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని కానీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కడారి భోగేశ్వర్ మాట్లాడుతూ మహా ధర్నాకు సంఘీభావంగా విచ్చేసిన హన్మకొండ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డికి మా బకాయిలు అందక రిటైర్డ్ ఉద్యోగుల జీవితాలు వేదనా భరితంగా మరాయన్నారు. చాలా మంది మానసిక వేదనతో చనిపోతున్నారని,ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ము ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయి రిటైర్మెంట్ ఎంప్లాయిస్ బకాయిలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అశోక్ రావు,రఘువీర్,డాక్టర్ దుర్గం రవి,మిరియాల రమేష్,శ్రీనివాస్,రాజిరెడ్డి, సారయ్య, రాజేందర్,శ్యామ్ రావు,మహేందర్ రావు, సంజీవరెడ్డి,సాంబయ్య, డాక్టర్ కృష్ణమూర్తి,సంజీవ రావు,వాసుదేవ,కొమురెల్లి వసుమతి,మూర్తి,150 మంది రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ) లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం




వరంగల్/వర్ధన్నపేట/ నవంబర్ 13 : (ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో విద్యార్థులకు పరిపాలన పట్ల అవగాహన కల్పించాలని, పరిపాలన యొక్క ప్రభావాలను తెలియ పూరించడానికి వారు కూడా పలు కార్యకలాపాలను చక్కగా అమలు పరచగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక ఆల్ఫోర్స్ హై స్కూల్ (సీబీఎస్ఈ ) లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలను తెలియపరచాలని నాయకత్వపు లక్షణాల యొక్క విశిష్టతను పెంపొందించుకుంటారని పలు కార్యక్రమాలలో పై చేయి సాధించడమే కాకుండా విజేతలుగా ఉంటారని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తరగతి గదిలోని విషయాలను నేర్చుకోవడమే కాకుండా సమాజం పట్ల విస్తృతంగా అవగాహనను పెంపొందించుకొని ముందంజలో నిలవాలని సూచించారు.విద్యార్థులకు గొప్ప పండుగని ఈ పండుగ సాంప్రదాయంగా కొనసాగిస్తున్నటువంటి స్వయం పరిపాలన దినోత్సవాన్ని గురువారం వేడుకగా చాలా ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని విద్యార్థులు చక్కటి విషయాలను వారి మిత్రులతో పంచుకోవడం ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చక్కటి సందేశాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# యోగ శిక్షణ తరగతుల నిర్వహణకు దరఖాస్తుల ఆహ్వానం



జనగామ జిల్లా /పాలకుర్తి, నవంబర్ 13 (ఆకాంక్ష న్యూస్) :పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తాత్కాలిక ప్రాతిపదికన యోగా తరగతులు నిర్వహించేందుకు మండల పరిధిలోని యువతీ,యువకులనుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాయం శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగినఅభ్యర్థులు15/11/2025శనివారంరోజున ఉదయం10గంటలకు హాజరు కాగలరు. మరిన్ని వివరాలకు 9493069703, 7013925902 నెంబర్లలను సంప్రదించగలరని తెలిపారు.

# ఆరోగ్యం

## ఆ మాంసం ఎక్కువ తింటే డయాబెటిస్ ముప్పు!




ప్రస్తుత సమాజంలో డయాబెటిస్ బాధితులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. డయాబెటిస్ మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న మహమ్మారిలా తయారైంది. ప్రస్తుత మన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం అంటే అనేక కారణాలు మనలను డయాబెటిస్ బాధితులుగా మారుస్తున్నాయి. అసలు డయాబెటిస్ ఎందుకు వస్తుంది? ఎటువంటి కారణాలతో డయాబెటిస్ వస్తుంది అంటే. డయాబెటిస్ రావటానికి ఈ ఆహారం కారణం డయాబెటిస్ రావడానికి మనం తీసుకునే ఆహారం కూడా కారణమని అనేక అధ్యయనాలు తెలిపాయి. చాలామంది మాంసాహారాన్ని ఇష్టంగా తింటారు. రెడ్ మీట్ ను, ప్రాసెస్ చేసిన మీట్ ను తరచూ తినేవారు ఉన్నారు. అటువంటివారు కచ్చితంగా ఈ విషయం తెలుసుకోవాల్సిందే. ఇంగ్లాండులోని కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్లు డయాబెటిస్ ఏ ఆహారం తినేవారికి ఎక్కువ వస్తుందని 20 దేశాలలో 31 అధ్యయనాలు చేశారు. రెడ్ మీట్ తినేవారిలో ఎక్కువ డయాబెటిస్ రిస్క్ ఆ అధ్యయనాలలో ప్రతిరోజు ప్రాసెస్ చేసిన రెడ్ మీట్ తినేవాళ్ళల్లో డయాబెటిస్ వచ్చే ఛాన్స్ ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మొత్తం 19.7 లక్షల మంది పైన డయాబెటిస్ పరీక్షలు నిర్వహించిన వారు ఈ పరిశోధనలో ప్రతిరోజు 50 గ్రాముల ప్రాసెస్ చేసిన మీట్ తీసుకున్న వారిలో 15% డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేల్చారు. అధ్యయనం తేల్చిందిదే ఇక ప్రతిరోజు 100 గ్రాముల ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం తిన్న వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో 10 శాతం పెరుగుతుందని తేల్చారు. ఇక అలాగే 100 గ్రాముల పౌల్ట్రీ మాంసం తినే వారిలో డయాబెటిస్ వచ్చే ప్రమాదం మరో ఎనిమిది శాతం పెరిగిందని అధ్యయనంలో వెల్లడైంది. డయాబెటిస్ రాకుండా ఉండాలంటే ప్రాసెస్ చేస్తున్న రెడ్ మీట్ ను తక్కువగా తినాలని సూచిస్తున్నారు. ఈ మాంసం తినొద్దు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసం టైప్ టు డయాబెటిస్ వచ్చే ప్రమాదాన్ని 62% పెంచుతుందని అధ్యయనాలలో వెల్లడైనట్టుగా పేర్కొన్నారు. కనుక మాంసం ప్రియులు టైప్ టు డయాబెటిస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. సాధ్యమైనంత వరకు ప్రాసెస్ చేసిన ఎర్ర మాంసాన్ని తినకుండా ఉంటేనే మంచిది.

## చికెన్ సుక్కా..

నాన్ వెజ్ లో అనేక రకాలు ఉంటాయి. చికెన్ తో రకరకాల వంటకాలు తయారుచేస్తుంటారు. అలాంటివాటిల్లో చికెన్ సుక్కా ఒకటి. చికెన్ సుక్కా ఒక్కసారి తిన్నారంటే మళ్లీ మళ్లీ తినాలని నాలుక పీకేస్తుంటది. అంత రుచికరంగా ఉంటుంది. చికెన్ సుక్కాను రెస్టారెంట్లలలో తినాలంటే భారీగా ఖర్చుపెట్టాల్సిందే. అయితే దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోవచ్చు. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇంట్లోనే చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.



**చికెన్ సుక్కా తయారీకి కావలసిన పదార్థాలు చికెన్: 1 కిలో (చిన్న ముక్కలుగా కోసినవి) ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 4 (సన్నగా తరిగినవి) అల్లం వెల్లుల్లి పేస్ట్: 2 టేబుల్ స్పూన్లు కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ ధనియాల పొడి: 1 టేబుల్ స్పూన్ జీలకర్ర పొడి: 1/2 టీస్పూన్ గరం మసాలా: 1/2 టీస్పూన్ కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది) నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా.**

**చికెన్ సుక్కా తయారీ విధానం –మొదటగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి, పక్కన పెట్టుకోవాలి. –తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ పోసి వేడి చేయాలి. –ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. –తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి. –ఇప్పుడు అందులో చికెన్ ముక్కలు వేసి బాగా కలపాలి. –తర్వాత అందులో కారం, పసుపు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, గరం మసాలా, ఉప్పు వేసి బాగా కలిపి మూత పెట్టి 10 నిమిషాలు ఉడికించాలి. –తర్వాత మూత తీసి చికెన్ ముక్కలు మెత్తబడే వరకు ఉడికించాలి. –తర్వాత అందులో కరివేపాకు, కొత్తిమీర వేసి కలపాలి.**

**–ఆయిల్ పైకి తేలే వరకు ఉడికించాలి. అంతే చికెన్ సుక్కా రెడీ. చికెన్ ముక్కలు బాగా వేగితే, సుక్కా మరింత రుచిగా ఉంటుంది. రుచి కోసం, కొద్దిగా నిమ్మరసం కలపవచ్చు. అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. –నాటుకోడితో చేస్తే ఇంకా రుచిగా ఉంటుంది. కాజు, బాదం వంటి డ్రై ఫ్రూట్స్,కొబ్బరి తురుము వేసి కూడా చేయవచ్చు. పెరుగు వేసి కూడా చేయవచ్చు.**

## కోడిగుడ్డు ఎల్లిపాయ కారం



కోడిగుడ్డు ఎల్లిపాయ కారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో చాలా ప్రసిద్ధి చెందిన వంటకం. కోడిగుడ్డు ఎల్లిపాయ కారంను అన్నం, చపాతీ, రోటీతో కలిపి తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఇది పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఇష్టపడే వంటకం. ఇది రుచికరంగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ వంటకంలో ఉపయోగించే మసాలాలు జీర్ణక్రియను మెరుగుపరచుతుంది. కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తినడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. దీనిని ఇంట్లోనే చాలా ఈజీగా తయారుచేసుకోడానికి కవాలసిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

కోడిగుడ్డు ఎల్లిపాయ కారం తయారీకి కావలసిన పదార్థాలు కోడిగుడ్లు: 6 ఉల్లిపాయలు: 2 (సన్నగా తరిగినవి) వెల్లుల్లి రెబ్బలు: 10–12 ఎండుమిర్చి: 8–10 కారం: 2 టేబుల్ స్పూన్లు పసుపు: 1/2 టీస్పూన్ జీలకర్ర: 1 టీస్పూన్ ఆవాలు: 1/2 టీస్పూన్ నూనె: 3 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి సరిపడా కరివేపాకు: కొద్దిగా కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)

తయారీ విధానం –కోడ్డిగుడ్డు ఎల్లిపాయ కారం తయారుచేయడానికి మొదటగా మొదటగా కోడిగుడ్లను ఉడికించి చల్లారాక పొట్టు తీసి, వాటిని పెద్ద ముక్కలుగా కోయాలి. –వెల్లుల్లి కారం కోసం, వెల్లుల్లి రెబ్బలు, ఎండుమిర్చి, కారం, జీలకర్ర, ఉప్పు వేసి మిక్సీలో మెత్తగా రుబ్బుకోవాలి.తర్వాత –స్టవ్ మీద పాన్ పెట్టి ఆయిల్ వేడి చేయాలి. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు వేసి వేయించాలి. కొద్దిసేపటి తర్వాత తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి.

–తర్వాత అందులో పసుపు వేసి కలపాలి. –రుబ్బిన వెల్లుల్లి కారం వేసి నూనె పైకి తేలే వరకు వేయించాలి. –కోడిగుడ్డు ముక్కలు వేసి, మసాలా బాగా పట్టేలా కలపాలి. –తర్వాత అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి, రెండు నిమిషాలు ఉడికించ కొత్తిమీరతో గార్నిష్ చేస్తే కోడిగుడ్డు ఎల్లిపాయ కారం రెడీ.

## అయిదు నిమిషాల్లో సూపర్ టేస్టీ ఎగ్ బుర్జీ..

గుడ్డుతో నానా రకాల రెసిపీస్ చేస్తుంటారు. కేవలం బ్యాచిలర్స్ మాత్రమే కాదు, ఇంటిల్లిపాది కుటుంబ సభ్యులందరూ కలిసి తినే వంటకాల్లో గుడ్డు రెసిపీస్ కూడా ఒకటి. గుడ్డుతో చేసుకుని తినే రెసిపిల్లో ఎగ్ బుర్జీ కూడా ఒకటి. ఇది తినడానికి చాలా రుచికరంగా ఉంటుంది. చేసుకోవడం కూడా చాలా సులభం. కేవలం సులభమైన పద్ధతిలో అయిదే అయిదు నిమిషాల్లో దీనిని చేసుకోవచ్చు. కానీ ఎలా చేసుకోవాలో తెలియదు. అందుకే ఈ స్టోరీలో ఎగ్ బుర్జీ ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.



**ఎగ్ బుర్జీ తయారీకి కావాల్సిన పదార్థాలు**

కోడిగుడ్లు: 2–3 ఉల్లిపాయ: 1 (చిన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 1–2 (సన్నగా తరిగినవి) నూనె: 2 టేబుల్ స్పూన్లు పసుపు: చిటికెడు కారం: రుచికి తగినంత ఉప్పు: రుచికి తగినంత కొత్తిమీర: కొద్దిగా (సన్నగా తరిగినది)

తయారుచేసే విధానం: ముందుగా ఒక గిన్నెలో గుడ్లను పగలగొట్టి, అందులో ఉప్పు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. నూనె వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. తర్వాత కలిపి పెట్టుకున్న గుడ్డు మిశ్రమాన్ని వేసి బాగా కలపాలి. గుడ్డు బాగా ఉడికి, పొడిపొడిగా అయ్యేవరకు కలుపుతూ వేయించాలి. చివరగా కొత్తిమీర వేసి కలపాలి. అంతే వేడి వేడి ఎగ్ బుర్జీ రెడీ.

## ఇలాంటి అన్నం తింటే అసలు అన్నం మర్చిపోతారు



ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందికి వంట చేసుకునే సమయం కూడా ఉండడం లేదు. అలాగే చాలా మంది బ్యాచ్‌లర్స్‌కు కూడా వంట చేసుకోవడం రాకపోవడం వలన, ఎక్కువగా బయటి ఫుడ్స్‌కు అలవాటు పడిపోతున్నారు. అయితే ఈ స్టోరీలో కేవలం అయిదు నిమిషాల్లో ఇంట్లో ఎలాంటి కూరగాయలు లేకపోయినా.. సులభంగా కారం అన్నం చేసుకోవచ్చు. ఈ కారం అన్నం ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం.

**కారం అన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు**

ఉడికించిన అన్నం: 2 కప్పులు ఉల్లిపాయ: 1 (సన్నగా తరిగినవి) పచ్చిమిర్చి: 2 (సన్నగా తరిగినవి) కారం: 1–2 టీస్పూన్లు (రుచికి తగినంత) పసుపు: అర టీస్పూన్ ఆవాలు: 1 టీస్పూన్ జీలకర్ర: అర టీస్పూన్ శనగపప్పు: 1 టీస్పూన్ మినపప్పు: 1 టీస్పూన్ కరివేపాకు: 2 రెబ్బలు నూనె: 2 టేబుల్ స్పూన్లు ఉప్పు: రుచికి తగినంత

**తయారుచేయు విధానం:** ముందుగా స్టవ్ మీద బాణలి పెట్టి నూనె వేడి చేయాలి. అందులో ఆవాలు, జీలకర్ర, శనగపప్పు, మినపప్పు వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ, పచ్చిమిర్చి, కరివేపాకు వేసి ఉల్లిపాయలు బంగారు రంగులోకి వచ్చేవరకు వేయించాలి. అనంతరం పసుపు, కారం, ఉప్పు వేసి బాగా కలపాలి. ఇప్పుడు అందులో ఉడికించిన అన్నం వేసి బాగా కలపాలి. 2–3 నిమిషాలు వేడి చేసి దించేయాలి. అంతే, కారం అన్నం రెడీ.

# సినిమా న్యూస్



# సితారకు నా కూతురికి మధ్య బాండింగ్ అదే!



ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు నటిస్తున్న సినిమా ఎస్ఎస్ఎంబి 29. ఈ సినిమాకి సంబంధించిన భారీ ఈవెంట్ నవంబర్ 15న రామోజీ ఫిలిం సిటీలో జరగనుంది. ఈ ఈవెంట్ మీద సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలానే ఈవెంట్ కి సంబంధించి పలు జాగ్రత్తలు తీసుకోవాలి అని రాజమౌళి కూడా స్వయంగా ఒక వీడియో బైట్ విడుదల చేశారు. ఈ సినిమా నుంచి అప్డేట్స్ రావట్లేదు అని ఫ్యాన్స్ కంప్లీట్ నిరాశలో ఉండేవాళ్ళు. అయితే ఊహించని విధంగా ఇప్పుడు ఒకదాని తర్వాత ఒక అప్డేట్ ఇస్తూనే ఉన్నారు. ఈ సినిమా నుంచి మొదటగా పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ లుక్ విడుదల చేశారు. ఈ లుక్ పైన చాలా విమర్శలు కూడా వినిపించాయి. కొంతమంది మాత్రం రాజమౌళి ఒక పవర్ఫుల్ విలన్ ను సెట్ చేశాడు అని పాజిటివ్ కామెంట్స్ పెట్టారు. ఈ సినిమాలో ప్రియాంక చోప్రా నటిస్తున్న సంగతి తెలిసిందే. మందాకిని అనే పాత్రలో ప్రియాంక ఈ సినిమాలో నటిస్తోంది.

సితారతో నా కూతురు బాండింగ్ మహేష్ బాబు కూతురు సితార గురించి కొత్తగా పరిచయాలు అవసరం లేదు. సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వకముందే ఇన్స్టాగ్రామ్ లో చాలామంది ఫాలోవర్స్ ను సాధించుకుంది. అలానే బ్రాండ్ అంబాసిడర్ గా కూడా తను మంచి పేరు సాధించుకుంది. అప్పుడప్పుడు కొన్ని ఈవెంట్స్ లో సితార కనిపిస్తూ ఉంటుంది. ప్రెస్ మీట్ లలో సితార మాట్లాడిన విధానానికి చాలామంది ఫిదా అయిపోయారు. తండ్రి మహేష్ బాబు లాగానే తనకి కూడా సేవా దృక్పథం ఎక్కువ. మరోవైపు ప్రియాంక చోప్రా తన కుమార్తె మాల్తీ గురించి కొన్ని ఆసక్తికర విషయాలు బయటపెట్టింది. మహేష్ బాబు %-% నమ్రత శిరోద్కర్ కుమార్తె సితారా తో ప్రియాంక చోప్రా కుమార్తె మాల్తీ కు ఏర్పడిన బంధాన్ని గురించి చెప్పింది. రీసెంట్ గా జరిగిన ఒక ఇంటర్వ్యూలో, మీరు మాల్తీ ని షూటింగ్ కి తీసుకెళ్తారా అని అడగగా, నేను తీసుకెళ్తాను హైదరాబాద్ మాల్తికి ఫేవరెట్ స్టాప్ అయిపోయింది అని చెప్పింది ప్రియాంక. అంతేకాకుండా తను మహేష్ బాబు కూతురు సితారతో అద్భుతమైన సమయాన్ని గడిపింది అంటూ చెప్పుకొచ్చింది.ఆకట్టుకున్న మందాకిని ప్రియాంక చోప్రా మందాకిని అనే పాత్రలో కనిపిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన లుక్ నిన్ననే విడుదల చేశారు. ఈ లుక్ లో పసుపు కలర్ శారీ కట్టుకొని గన్ ఫైర్ చేస్తూ ఉంటుంది. ఈ లుక్ చూసిన వెంటనే డ్రెస్సెస్ ను రాజమౌళి ఒక స్టైలిష్ జేమ్స్ బాండ్ రోల్ ప్రియాంక చోప్రా కోసం క్రియేట్ చేశారు అనే ఫీలింగ్ వచ్చింది.

# రిలేషన్ కన్ఫర్మ్ చేసిందా?

నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ 2018లో విడుదలైన దడక్ సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. శ్రీదేవి కూతురు కాబట్టి జాన్వీ మీద కూడా విపరీతమైన ఎక్స్పెక్టేషన్స్ ఉంటాయి అనే విషయం తెలిసిందే. పాత్రలకు ప్రాధాన్యత ఉన్న సినిమాలను కెరియర్ మొదట్లో చేసినా కూడా అవేవీ బాక్స్ ఆఫీస్ వద్ద ఊహించిన స్థాయిలో సక్సెస్ అందివ్వలేదు. కొరటాల శివ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాతో తెలుగు ఫిలిం ఇండస్ట్రీకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. బాక్స్ ఆఫీస్ వద్ద ఆ సినిమా అద్భుతమైన సక్సెస్ సాధించింది. ఆ సినిమా ద్వారా చాలామంది డిస్ట్రిబ్యూటర్స్ కు విపరీతమైన లాభాలు వచ్చాయి. ఆ సినిమాతోనే తెలుగులో మంచి సక్సెస్ అందుకుంది జాన్వి కపూర్. రిలేషన్ కన్ఫామ్ చేసిందా జాన్వి కపూర్ గత కొంతకాలంగా రిలేషన్ లో ఉన్నట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే. శిఖర్ పహారియా అనే ఒక వ్యాపారవేత్తతో ప్రేమ వ్యవహారం సాగుతున్నట్లు చాలా కథనాలు వినిపించాయి. మరోవైపు శిఖర్ పహారియాకి మంచి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ కూడా ఉంది. కేంద్ర మాజీ హోం మంత్రి సుశీల్ కుమార్ సిండే మనవడు కావడం విశేషం. శిఖర్ పహారియా సోదరుడు వీర్ పహారియా సినిమా రంగంలో నటుడుగా చేస్తున్నాడు. శిఖర్ మాత్రం సినిమాలకు దూరంగా ఉ ంటూ బిజినెస్ పనులు చూసుకుంటాడు. గతంలో జాన్వీ కపూర్ తో శిఖర్ ఫోటోలు బాగా వైరల్ అయ్యాయి. అయితే వీళ్ళిద్దరి మధ్య మంచి బాండింగ్ ఉంది అని అందరికీ ఒక సందేహం ఉండేది. ఈ సందేహాలు అన్నిటికీ కూడా జాన్వికపూర్ మరోసారి కన్ఫామ్ చేసినట్లు అనిపిస్తోంది. బోనికపూర్ బర్త్డే సెలబ్రేషన్స్ వేడుకల్లో ఆ ఫ్యామిలీకి చెందిన వారంతా పాల్గొన్నారు. అయితే వాళ్లలో శిఖర్ పహారియా కూడా ఉండటం ఆశ్చర్యం కలిగిస్తుంది. గెస్ట్ లా కాకుండా ఒక కుటుంబ సభ్యుడి లాగా ఆ ఈవెంట్లో తెలిసి పోయాడు. ఆ ఫోటోలు బట్టి చూస్తే జాన్వి కపూర్ కన్ఫామ్ చేసింది అని అందరూ అనుకుంటున్నారు. రామ్ చరణ్ పెద్ది ఇక ప్రస్తుతం జాన్వి కపూర్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న పెద్ది సినిమాలో హీరోయిన్ గా నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా మీద కూడా విపరీతమైన అంచనాలు ఉన్నాయి. బుచ్చిబాబు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. రంగస్థలం సినిమా మించి ఈ సినిమా ఉండబోతుంది అని చాలామంది అంచనా వేస్తున్నారు. బుచ్చిబాబు కూడా మేకింగ్ విషయంలో అసలు కాంప్రమైజ్ లేకుండా చేస్తున్నాడు అని తెలుస్తుంది. ఈ సినిమా మార్చి 2026 లో రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా విడుదల చేయనున్నారు.



# తెర మీద స్టార్స్ చిందులు.. సీట్లలో ఫ్యాన్స్ ఏమవుతారో..?



తెలుగు తెర మీద ఈమధ్య మల్టీస్టారర్స్ ఎక్కువగానే వస్తున్నాయి. ఫ్యాన్స్ ని ఖుషి చేసేలా క్రేజీ కాంబినేషన్స్ సెట్ చేస్తున్నారు మేకర్స్. ముఖ్యంగా సీనియర్ స్టార్స్ కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటే ఆ కిక్ వేరేలా ఉంటుంది. అలాంటివి కూడా చేసి చూపిస్తున్నారు. లేటెస్ట్ గా మెగాస్టార్ చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు సినిమాలో విక్టరీ వెంకటేష్ కూడా ఒక క్రేజీ రోల్ చేయబోతున్నారు. ఈమధ్యనే చిరంజీవి, వెంకటేష్ కి సంబందిచిన సీన్స్ షూట్ చేశారట. సినిమాలో వెంకటేష్ సెకండ్ హాఫ్ లో సర్ ప్రైజ్ ఎంట్రీ ఇస్తారని తెలుస్తుంది. ఐతే చిరు, వెంకీ ఇద్దరు అలా కలిసి కనిపించడమే కాదు కలిసి స్టెప్పులు కూడా వేస్తారని తెలుస్తుంది. మన శంకర వరప్రసాద్ గారులో చిరంజీవి, వెంకటేష్ కలిసి ఒక క్రేజీ సాంగ్ చేస్తున్నారట. ఈ సాంగ్ కచ్చితంగా నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని టాక్. భీంస్ సిసిరోలియో మ్యూజిక్ సారథ్యంలో ఇప్పటికే మన శంకర వరప్రసాద్ నుంచి వచ్చిన మీసాల పిల్ల సూపర్ హిట్ కాగా ఈ స్టార్స్ ఇద్దరు కలిసి చేసే సాంగ్ కూడా అదిరిపోతుందట. చూస్తుంటే అనిల్ రావిపూడి గట్టి ప్లానింగ్ తోనే వస్తున్నాడని అనిపిస్తుంది.మన శంకర వరప్రసాద్ సినిమాలో చిరంజీవి రోల్ కూడా మరోసారి ఫ్యాన్స్ కి వింటేజ్ స్టైల్ ని గుర్తు చేస్తుందని అంటున్నారు. సినిమాలో చిరంజీవే హైలెట్ అని అనుకుంటుంటే దానికి తోడుగా వెంకటేష్ కూడా మరో హైలెట్ గా నిలుస్తారట. తెర మీద ఈ ఇద్దరు స్టార్స్ కలిసి చేసే హంగామాకి సీట్లలో కూర్చున్న ఫ్యాన్స్ కి ఐ ఫీస్ట్ గ్యారెంటీ అని చెప్పొచ్చు. ప్రభాస్ రాజా సాబ్ తో పాటు రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తి.. మన శంకర వరప్రసాద్ గారుసినిమా సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మిస్తున్నారు. ఈ సినిమా విషయంలో ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు. సంక్రాంతి బరిలో స్టార్ సినిమాలు పోటీ ఉండనుంది. ప్రభాస్ రాజా సాబ్ తో పాటు రవితేజ భర్త మహాశయులకు విజ్ఞప్తితో వస్తున్నాడు. వీరితో పాటు నవీన్ పొలిశెట్టి అనగనగా ఒకరాజు, శర్వానంద్ నారి నారి నడుమ మురారి వస్తుంది. ఈ సినిమాల మధ్య ఏది సంక్రాంతికి విజయ పతాకాన్ని ఎగరవేస్తుంది అన్నది చూడాలి. పొంగల్ రేసులో వస్తున్న ప్రతి సినిమా దేనికదే ప్రత్యేకంగా ఉన్నాయి. ఐతే ఓవరాల్ గా అన్ని సినిమాలు కూడా ఫ్యామిలీ ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేయడమే మెయిన్ టార్గెట్ తో వస్తున్నాయి. చిరు సినిమాతో పాటే నవీన్, రవితేజ, శర్వానంద్ సినిమాలు ఎంటర్టైనింగ్ మోడ్ లో వస్తుండగా రాజా సాబ్ ఒక్కటే థ్రిల్లర్ జోనర్ లో ఎంటర్టైన్ చేయాలని వస్తుంది.

# 100వ సినిమా.. కింగ్ రివర్స్ ప్లాన్..!

కింగ్ నాగార్జున శివ రీ రిలీజ్ హడావిడిలో ఉన్నాడు. మామూలుగా అయితే స్టార్ హీరోలు రీ రిలీజ్ సినిమాల గురించి పెద్దగా పట్టించుకోరు ఫ్యాన్స్ ఉత్సాహం చూసి ఆనందిస్తారు. కానీ శివ రీ రిలీజ్ మాత్రం అలా కాదు. నాగార్జున దగ్గర ఉండి ఆ పనులు చూసుకున్నారు. అంతేకాదు ఎలా ఐతే 36 ఏళ్ల క్రితం ఆర్జీవితో కలిసి పనిచేయించారో అలా ఇప్పుడు 4కె ప్రింట్ కోసం కూడా ఆర్జీవిని 8 నెలల పాటు ఈ పనికి యూజ్ చేసుకున్నారు. శివ సినిమా ఆర్జీవి అంటే ఏంటో సినిమా ప్రపంచానికి పరిచయం చేసింది. అందుకే ఆ సినిమా మీద ఆ అవకాశం ఇచ్చిన నాగార్జున మీద ఆర్జీవీకి ఎప్పుడు అభిమానం ప్రేమ ఉంటాయి.



శివ రిలీజ్ హడావిడిలో నాగార్జున.. ఐతే నాగార్జున శివ రిలీజ్ హడావిడిలో పడిపోయి తన నెక్స్ట్ సినిమా గురించి మర్చిపోయారు. నాగార్జున మైల్ స్టోన్ మూవీ 100వ సినిమా గురించి అఫీషియల్ అప్డేట్ కోసం ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో తమిళ దర్శకుడు కార్తీక్ వర్క్ చేస్తున్నాడని బాగా వస్తుందని అన్నారు నాగార్జున. ఐతే ఇందులో మరో మెలిక ఉందని తెలుస్తుంది. స్క్రిప్ట్ కి నాగార్జున ఎగ్జైట్ అయ్యారు కానీ అది ఎలా తీస్తాడు అన్నది డౌటే అందుకే ముందు కొంత పార్ట్ రష్ చూసి అప్పుడు డిసైడ్ అవ్వాలని అనుకుంటున్నారట. అందుకే అఫీషియల్ గా నాగ్ 100వ సినిమా అనౌన్స్ మెంట్ చేయట్లేదు. నాగార్జున 100వ సినిమా స్టార్ డైరెక్టర్ తో చేయొచ్చు కానీ ఈసారి కంటెంట్ ఉన్న సినిమా అది కూడా యువ దర్శకుడితో సత్తా చాటాలని ఫిక్స్ అయ్యారు. అందుకే కార్తీక్ ని ఎంపిక చేసుకున్నారు. అతను చెప్పిన కథ బాగున్నా ఎక్కడో ఒక చిన్న డౌట్ ఉంది. నాగార్జునకు ఇది అన్ని సినిమాల్లా కాదు.. 100వ సినిమా కచ్చితంగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. అందుకే నాగార్జున ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

వాళ్లు ఎంత తొందర పెట్టినా కూడా నాగార్జున మాత్రం.. నాగార్జున హండ్రెడ్త్ మూవీ విషయంలో ఈ జాగ్రత్తలు అన్నీ కూడా సినిమా బాగా రావడం కోసమే అని తెలుస్తుంది. ఇంతకీ నాగార్జున ఏ జోనర్ లో ఈ సినిమా చేయబోతున్నారు. అందులో ఎన్ని ట్విస్ట్ లు ఉంటాయి.. సినిమా గురించి ఎప్పుడు అఫీషియల్ అప్డేట్ వస్తుంది అన్నది ఆడియన్స్ అడుగుతున్నారు. ఐతే వాళ్లు ఎంత తొందర పెట్టినా కూడా నాగార్జున మాత్రం తాను చెప్పాలనుకున్నప్పుడే ఈ ప్రాజెక్ట్ గురించి అనౌన్స్ చేయాలని ఫిక్స్ అయ్యారు. ఓ పక్క బిగ్ బాస్ సీజన్ 9 హోస్టింగ్ లో కూడా నాగార్జున బిజీ బిజీగా ఉన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com